ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 15, నవంబర్ 2023 16 పేజీలు





16వ పేజీలో...

## పిల్లలు స్వతహాగా బతకడం నేర్చుకోవాలి

**న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

# కార్తీక మాసం వేడుకలు.. ప్రారంభం

**శివకేశవులకు ప్రీతికరమైన మాసం**

**శివాలయాల్లో అభిషేకాలు**

ప్రభాతవార్త, ఖమ్మం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్తీకమాస వేడుకలు ప్రారంభమయ్యాయి. కార్తీక మాసానికి సమానమైన మాసం ఏమి లేదు. సత్యయుగంతో సమానమైన యుగం లేదు. వేదములతో సమానమైన శాస్త్రం లేదు. గంగానది వంటి ఇతర నది ఏదీలేదు. కార్తీకమాసంలో భక్తులు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు. దేవాలయాల్లో , తులసి దగ్గర దీపాలను వెలిగిస్తారు. దీపాదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించడంతో దీపాదాన ఫలితాన్ని

2వ పేజీలో...







2 లో..

## వివాహాలకు అడ్డంకిగా..

# ఎన్నికల కోడ్..!

**కఠిన నిబంధనలతో ఇబ్బందులు**

**ఆంక్షలతో అవస్థలు**

**రేపటి నుండి ప్రారంభకానున్న వివాహాలు**

ఖమ్మం, ప్రభాతవార్త

కార్తీకమాసం ప్రారంభం కావడంతో శుభకార్యాలు నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఆశ్వీయుజ మాసంలో అంతంగా శుభకార్యాలు లేకపోవడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కార్తీకమాసం పవిత్రమైనందున శుభకార్యాలు నిర్వహించేందుకు ప్రజలు ముందుకు వచ్చారు. ఎన్నికల నియమావళి అమలు జరుగుతుండటంతో వివాహాలకు కొంత ఇబ్బందిగానే

## నర్సింగ్ విద్యార్థులకు.. నరకయాతన..!

**ఐఎన్‌సీ ఇచ్చిన సడలింపు సైతం యూనివర్సిటీ బేఖాతర్**

**2వేల మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ కాని వైనం**


**మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా వర్తింపజేయాలని అభ్యర్థన**

**గిరిజన, గ్రామీణ, పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఆవేదన**

భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 112 నర్సింగ్ కళాశాలలు 6500 మంది విద్యార్థులకు నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. వాటిలో 21 ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు 1500ల మంది విద్యార్థులకు, 91 ప్రైవేటు అన్ ఎయిడెడ్ కళాశాలలు 5వేల మంది విద్యార్థులకు నర్సింగ్ విద్యను అందిస్తున్నాయి. కన్వీనర్ కోటా సీట్లను యూనివర్సిటీ ద్వారా ప్రవేశాలు కల్పిస్తుంటారు. అదేవిధంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లను నర్సింగ్ కళాశాల

2వ పేజీలో...



## ఓటరు స్లిప్పుల జారీకి చర్యలు తీసుకుంటున్నాం : కలెక్టర్

2 లో..

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14 - ప్రభాతవార్త:

ఓటరు స్లిప్పులు జారీకి షెడ్యూల్ రూపొందించినట్లు కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం హైదరాబాద్ ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి అదనపు ఎన్నికల అధికారి సర్పరాజ్ అహనమద్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో



# కార్తీకమాస వేడుకలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

పొందుతారు. అయ్యప్పదీక్ష కూడా కార్తీకమాసంలోనే ప్రారంభమవుతుంది. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రాన ఉంటాడో ఆనక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృతిక నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించడంతో ఈ మాసానికి కార్తీకమాసం అని పేరు వచ్చింది.

అత్యంత పవిత్రమైనది. మహిమాన్వితమైంది. శివకేశవులకు ప్రీతికరమైన మాసం. దేశ నలమూలల ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా నిర్వహిస్తారు. భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభిష్టాలను తీరుస్తాడు. అభిషేక ప్రియుడని శివుడిని పిలుస్తారు. అభిషేకాలు చేస్తే శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకాలతో అన్ని దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయి. శివార్చన చేసిన వారికి గ్రహదోషాలు ఉండవు. ఏకకాలంలో పరమేశ్వరుడు రెండు రూపాలను ప్రదర్శిస్తూ ఎడమ భాగాన పార్వతీ, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరుడిగా దర్శనమిస్తారు. ఈ క్రమంలో భక్తులు శివుడిని పూజించి అనుగ్రహంను పొందుతారు. అష్టోత్తరలింగార్చన, మహాలింగార్చన, సహస్రాలింగార్చనలు ఉత్తమమైనవి. ఈ అర్చనలు చేస్తే శుభ ఫలితాలు కలుగుతాయి. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని పూజిస్తే ముక్తి కలుగుతుంది. వ్రతదీక్ష ఆచరిస్తారు. సత్యనారాయణస్వామి వ్రతం, విష్ణుసహసనామ పారాయణం, రుద్రాభిషేకాలు చేస్తే శివుడి అనుగ్రహం పొందవచ్చు. పుణ్యనదుల్లో స్నానాలు ఆచరిస్తారు. కార్తీకమాసం ప్రారంభం రోజే ఆకాశ దీపోత్సవాలను ప్రారంభిస్తారు. ఆలయాల్లో, ఇండ్లలో దీపారాధన చేయడంతో ఇహపర సౌకర్యాలను కలగజేస్తుంది. దీపారాధనలకు ఈ మాసం ప్రాముఖ్యతనిస్తుంది. కార్తీక శుద్ధ ద్వాదశి, కార్తీక పౌర్ణమి తదితర పండుగలను ఈ మాసంలోనే నిర్వహిస్తారు. కార్తీకమాస మహత్యాన్ని మొదటగా వశిష్టమహర్షి జనక మహారాజుకు వివరించగా శౌనకాది మునులకు సుతుడు మరింత వివరంగా చెప్పారు. కార్తీకమాసంలో శ్రీమహావిష్ణువు చెరువులలో, దిగుడుబావుల్లో, పిల్లకాలువల్లో నివసిస్తారు. ఈ నేపథ్యంలో సూర్యోదయానికి ముందే చెరువుల్లో, కాలువల్లో, నదుల్లో స్నానాలను ఆచరించి మహావిష్ణువు కృపకు పాత్రులౌవుతారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ఆలయాల్లో కార్తీకమాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు అభిషేకాల్లో పాల్గొన్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అయ్యప్పస్వాములు ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు.

# వివాహాలకు అడ్డంకిగా ఎన్నికల కోడ్..!

(మొదటి పేజీ తరువాయి..)

మారింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేస్తుండటంతో వివాహాలు జరుపుకునేందుకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేసుకుని సిద్ధం చేసుకోవాలంటే ఆంక్షలు అవస్థలకు దారితీస్తున్నాయి. ఈనెల 16 నుంచి శుభముహుర్తాలు ప్రారంభకానున్నాయి. వివాహాలు, శుభకార్యాలు జరిపేందుకు దుస్తులు, బంగారం, నగదు తదితర వస్తువులను సిద్ధం చేసుకోవాలి. వివాహం నిర్వహించాలంటే ఖర్చుతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలో ధైర్యంగా ముందుకెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్తితే సీజ్ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పెళ్లిండ్లకు, శుభకార్యాలకు కావాల్సిన నగదును తీసుకెళ్లాలంటే వెనకడుగు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఫంక్షన్‌హాల్ బుక్ చేసుకోవాలన్నా టెంట్లు, వంట మనుషులు, బంగారం, దుస్తులు కొనుగోలు చేసుకోవాలంటే పెద్దమొత్తంలో పైకాన్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఎక్కడైనా పట్టుబడితే ఆధారాలు చూపించకపోతే సీజ్ చేస్తారు. తిరిగి విడిపించుకోవాలంటే సమయం తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఆంక్షలు ఇబ్బందిగా మారాయి. ప్రస్తుతం ఎన్నికల ప్రచారాలు నిర్వహించడం సభలు, సమావేశాలు వివిధ పార్టీల అభ్యర్థులు ఏర్పాటు చేస్తుండటంతో ఫంక్షన్ హాల్‌లు కూడా దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే ముందస్తుగా బుక్ చేసుకోవాల్సి వస్తుంది. వివాహాలకై కార్లు, బస్సులు అవసరం. ఎన్నికల షెడ్యూల్ జారీకాగానే వివిధ పార్టీల అభ్యర్థులు కార్లను ప్రచారం నిమిత్తం బుక్ చేసుకోవడంతో దొరకడం లేదు. పలువురు అభ్యర్థులు ప్రైవేట్ వాహనాలను ప్రచారానికి వినియోగిస్తున్నారు. శుభకార్యాలు నిర్వహించు కోవాలనుకునే వారికి వాహనాల కొరత ఏర్పడింది. ఇది ఇలా ఉండగా డిజిటల్ లావాదేవీలు కూడా పెద్దమొత్తంలో చేసే పరిస్థితి లేదు. రూపాయలు లక్షకు మించి డిజిటల్ లావాదేవి నిర్వహిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. డిజిటల్ లావాదేవీలపై కూడా నిఘా ఉంచారు. ఏమాత్రం అనుమానం వచ్చిన నోటీసులు జారీ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కేసులు కూడా నమోదులు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో శుభకార్యాలు నిర్వహించేందుకు జంకుతున్నారు. కార్తీకమాసంలో ప్రతి ఒక్కరూ శుభకార్యాలను నిర్వహించుకోవాలని చూస్తుంటారు. అనుకోకుండా ఎన్నికలు రావడంతో ఆలోచనలో పడ్డారు. ఇబ్బందులు ఎదుర్కొన్న దానికంటే ఎన్నికలు అయిన తరువాతే కార్యక్రమాలు నిర్వహించుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతూ సర్దుకుపోతున్నారు.

ఏదీ ఏమైనప్పటికి ఎన్నికల కోడ్ ఆంక్షలు శుభకార్యాలపై పడిందనడంలో సందేహం లేదు.

# నర్సింగ్ విద్యార్థులకు నరకయాతన..!


(మొదటి పేజీ తరువాయి..)

యాజమాన్యాలు భర్తీ చేస్తాయి. వీటిలో ప్రస్తుతం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నిబంధనలు విద్యార్థులకు ఇబ్బంది కల్పిస్తూ, 2వేల మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ కాలేదు. ఖాళీగా ఉన్నాయి. కావున ఇండియన్ నర్సింగ్ కౌన్సిలింగ్ సర్క్యులర్ ప్రకారం కన్వీనర్ కోటా సీట్ల లాగానే మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా సున్నా ఎంసెట్ లేదా నీట్ క్వాలిఫికేషన్ ప్రకారం భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని నర్సింగ్ చదివే విద్యార్థులు కోరుతున్నారు. గత 10 సంవత్సరాలుగా విద్యార్థులు ఇంటర్ (బైపీసీ)లో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ వారు బీఎస్‌సీ నర్సింగ్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్‌సీ) మార్గదర్శకాల ప్రకారం విశ్వ విద్యాలయం అడ్మిషన్ సిస్టంను మార్చింది. కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ 63000 వరకు ర్యాంకు, మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ పరీక్ష ర్యాంకు ప్రవేశపెట్టింది. మార్చిన నిబంధనల ప్రకారం ఈ సంవత్సరం అక్టోబర్ 17న రెండు వెబ్ కౌన్సిలింగ్‌లు నిర్వహించగా 3వేల సీట్లు భర్తీ చేయబడ్డాయి. అర్హత కలిగిన విద్యార్థుల కొరత కారణంగా 3,500ల సీట్లు మిగిలినవి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో అడ్మిషన్ ప్రమాణాలను సడలించి ప్రవేశ పరీక్షలలో 0 శాతం పర్సంటైల్ విద్యార్థులకు ప్రవేశ అర్హత కల్పించగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు అన్యాయంపై ఆందోళనకు దిగిన సందర్భాలు సైతం లేకపోలేదు. అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని అభ్యర్థించారు. నర్సింగ్ కళాశాల విద్యార్థులు, నర్సింగ్ కళాశాల మేనేజ్‌మెంట్‌ల అభ్యర్థనతో ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నవంబర్ 07 ప్రవేశ ప్రమాణాలను సడలించింది. అర్హత పరీక్షకు హాజరైన 0 శాతం పర్సంటైల్ విద్యార్థులకు బీఎస్‌సీ నర్సింగ్ కోర్సు కన్వీనర్ మేనేజ్‌మెంట్ కోటగిరికి అడ్మిషన్ ప్రవేశంకు విద్యార్థులను అనుమతించింది. అదేరోజున ఈ నెల 7న కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వారు కొత్త సర్క్యులర్‌ను విడుదల చేస్తూ కన్వీనర్ కోటా సీట్ల వారికి మాత్రమే అడ్మిషన్ నిబంధనలను సడలించి 0 శాతం పర్సంటైల్ ఎంసెట్/నీట్ అర్హతను కల్పిస్తూ విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ ప్రవేశమునకు అనుమతి ఇచ్చి, మేనేజ్‌మెంట్ క్యాటగిరి కోటా సీట్ల నిబంధనలను సవరించలేదు, ప్రవేశమునకు అనుమతి ఇవ్వలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఇచ్చిన సడలింపును యూనివర్సిటీ వారు మేనేజ్‌మెంట్ కేటగిరి పాటించలేదు. మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశం కోరుతున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. కనుక కన్వీనర్ కోటాలో కేఎన్ఆర్ యూనివర్సిటీ సడలించిన నిబంధనలను మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా వర్తింపజేసి ఈ విద్యా సంవత్సరమును కాపాడి గిరిజన గ్రామీణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

# ఓటరు స్లిప్పులు జారీకి చర్యలు తీసుకుంటున్నాం : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు వెబ్ కాస్టింగ్, ఓటరు స్లిప్పులు పంపిణీ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... 512 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈనెల 16,17,18 ఓటరు స్లిప్పులు పంపిణీ చేపట్టేందుకు నియోజకవర్గాల వారీగా షెడ్యూల్ తయారు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెబ్‌కాస్టింగ్



నోడల్ అధికారి సులోచనారాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్, రంగాప్రసాద్, ఈడీఎం విజయసారధి, దిలీప్‌లు పాల్గొన్నారు.



# కళలను కాపాడుకోవడం మన బాధ్యత

## -'బాలోత్సవ్' లో పాల్గొన్న 'పువ్వాడ'

## -ముగిసిన ఉత్సవాలు

మధిర,నవంబర్14(ప్రభాతవార్త)



తరతరాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలను మేళవిస్తూ వస్తున్న కళలను భావితరాలకు అందించేందుకు జరుగుతున్న కృషి అభినం దనీయమని, ప్రాచీన కళలను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని సిపిఐ జాతీయ నాయ కులు పువ్వాడ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మధిరలోని శ్రీరామభక్తసేతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణమండపంలో మూడురోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి బాలోత్సవ్-23 పోటీల ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. మధిర ప్రాంతం కళలకు కళాకారులకు పుట్టినిల్లు అన్నారు. నాటక కళాపరిషత్‌లను కొనసాగిస్తూ ఈప్రాంత కళాకారులు నటనాకౌశల్యాలను రాష్ట్ర,జాతీయ స్థాయిలో ప్రదర్శిస్తూ గుర్తింపును పొందడం గర్హనీయమన్నారు. నీతిపద్యాలు,నీసత్తాచాటుకో విభాగాల్లో విద్యార్థులు తమ కౌశల్యాలను ప్రదర్శించారు. ఏకపాత్రాభినయం పోటీలలో సాయిసుశీత్ ఏకలవ్యుడి పాత్రతో అలరించారు. ఈ పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కళాపరిషత్ నిర్వాహకుడు బాబ్జా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సాంస్కృతికవిభాగం కన్వీనర్ పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, బెజవాడ రవిబాబు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాలను ఒడి పెద్దఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు ఈకార్యక్రమంలో తమ ప్రదర్శనలు ఇచ్చేందుకు వచ్చిన విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఓటే బ్రహ్మాస్త్రం... భవిష్యత్‌కు దిశా నిర్దేశం

## ఆదర్శ ఓటింగ్ కొరకై స్వీప్ ఆధ్వర్యంలో ర్యాలీ

**మునుగోడు నవంబర్ 14 ప్రభాతవార్త :** సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం (ఎస్‌విఈఈపి) ఆధ్వర్యంలో మంగళవారం ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ఎంపిడీవో ఆర్.భాస్కర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఓటే బ్రహ్మాస్త్రం అని భవిష్యత్ తరాలకు దిశా నిర్దేశంగా ఓటరు ఉండాలని జడ్‌పి సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఆర్డీవో కాలందిని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాటా ్లడుతూ డబ్బు, మద్యం, ఎటువంటి బెదిరింపులకు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. నాలుగు రోజులు పంచే తిండి తాగుడు పైసలు చూడకూడదని, ఐదేళ్లలో పంచే విద్య, వైద్యం, వసతులు గురించి ఆలోచన చేయాలన్నారు. ఓటు విలువ తెలుసుకొని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలని ఓటర్లను కోరారు. ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే సి విజిల్ యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. అలాగే కేంద్ర స్థాయి, పోలింగ్ కేంద్రంలోని సౌకర్యాలు, ఓటర్ హెల్ప్‌లైన్ 1950 గురించి అధికారులకు అవగాహన కల్పించారు. తదనంతరం ఎన్నికల నేపథ్యంలో ఆదర్శ ఓటింగ్ కొరకై స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నుండి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, డిపిఎం అరుణ్‌కుమార్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ మహమ్మద్, సిడిపివో కవిత, ఏపిఎం శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి మురళీమోహన్, ఏపివో శీనయ్య, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేథావి డా. బీఆర్. అంబేద్కర్

**హెటిరో డ్రగ్ అధినేత, ఎంపి పార్థసారథిరెడ్డి**



సత్తుపల్లి,నవంబర్ 14, ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేథావి అని హెటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు డా. పార్థసారథిరెడ్డి అన్నారు. కల్లూరు అంబేద్కర్ నగర్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. దళిత కుటుంబంలో జన్మించి దేశ విదేశాలో ఉన్నత విద్యను అభ్యసించి భారత రాజ్యాంగాన్ని రచించి నేడు భారత దేశ పాలనకు ఆదర్శనీయుడిగా పేరు గాంచారన్నారు. ఆనాడు మనదేశాన్ని పాలించిన తెల్ల దొరలు సైతం డా. బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయు లను మెచ్చుకు న్నారని ఆ మహనీయుడికి ఇంత పేరు ప్రఖ్యాత లు రావడానికి కారణం విద్య అని, విద్య ద్వా రానే గొప్ప ప్రతిష్టలు పొందరని, నేడు మన పిల్లలను కూడా ఉన్నత చదువులు చదివించి మనం కూడా డా. బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయుడి బాటలో నడవాలని ఆకాక్షిం చారు. తాను సైకిల్ మీదే ప్రయాణం చేసి ఉన్నత చదువులు చదివి ఒక పారిశ్రామిక వేత్తగా, శాస్త్ర వేత్తగా, హెటిరో డ్రగ్ లాంటి కంపెనీని స్థాపించి ఈ ప్రాంతానికి ఎంతో మంది నిరుద్యోగులకు నా కంపెనీలో ఉద్యోగ అ వకాశాలు కల్పిస్తున్నానని అన్నారు. మహిళలు చదువు పట్ల పిల్లలపై శ్రద్ధ వహించాలని, తద్వారా ఆ కుటుంబాలు ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామరావు, జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, సర్పంచ్ లక్కినేని రఘు , డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి తదితరులున్నారు.

## పుల్లయ్య బంజర్‌లో  ఇరుముడి





కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త

గురుస్వామి రాధాకృష్ణ నయర్ ఆధ్వర్యంలో పుల్లయ్య బంజర్ గ్రామంలోని రామాలయంలో 70 మంది అయ్యప్ప స్వాములకు ఇరుముడి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహిచారు. ి రెండు వేల మంది భక్తులు హాజరు కాగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివ లీల కృష్ణస్వామి, పసుపులేటి సుబ్బారావు స్వామి, పి. గోపయ్య స్వామి, నీలం కృష్ణయ్య స్వామి, మాడిశెట్టి విజయ్‌కుమార్ స్వామి, పెద్దబోయిన లక్ష్మణరావు స్వామి, తల్లపురెడ్డి ధర్మారెడ్డి స్వామి, వెంకట రమణ స్వామి, వంగల శ్రీను స్వామి, పెద్దబోయిన రాంబాబు స్వామి, మహిళాసు రాంబాబు స్వామి, గంగవరపు రాంబాబు స్వామి, బానోతు శ్రీను స్వామి, నేల కృష్ణయ్య స్వామి, మరీదు మురళీ స్వామి  పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో స్వయం పాలనా దినోత్సవం



తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త

అన్నారుగూడెం గ్రామంలో విద్యార్థులు స్వయం పాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు, అటెండర్ల అవతారమెత్తి ఒక రోజు ఉపాధ్యాయులుగా నటించారు. రోజు పొట్టి చొక్కాలతో హాజరై విద్యార్థులు ఫ్యాంట్, షర్ట్ ధరించి రాగా, మరి కొందరు కళ్ళజోళ్ళు పెట్టుకుని హాజరయ్యారు. విద్యార్థినిలు కూడా చీరలు ధరించి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాదినేని నరసింహారావు, ఉపాధ్యాయులు ఎంఎం రాజకుమారి, బి. శారదా దేవి పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి గోల్డ్ మెడల్‌తో సత్కారం

తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త



పదవ తరగతిలో 10 జిపిఏ సాధించిన షేక్ జానిపాషాకు మదీనా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటి గోల్డ్ మెడల్‌తో సన్మానించారు. మల్లారంకు చెందిన జానిపాషా పదవ తరగతి మధిరలో మైనార్టి గురుకుల పాఠశాలలో చదివి పరీక్షలు వ్రాయగా 10 జిపిఏ సాధించాడు. తండ్రి నాగుల్‌మీరా కిరాణా దుకాణంలో గుమస్తాగా పనిచేస్తూ కుమారుడిని చదివించాడు. జానిపాషా మొదటి నుంచి చదువులో ప్రతిభ కనబరచటంతో గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడు. పదవ తరగతలో 10 జిపిఏ సాధించటంతో ఇడుపులపాయ ట్రిబుల్ ఐటి సీటు సంపాదించాడు. దీంతో హైద్రాబాద్‌లోని మదీనా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటి సెక్రటరీ సబీనా ఫర్జానా ఆధ్వర్యంలో చదువులో అత్యంత ప్రతిభ కనబరిచిన ర్యాంకర్లకు గోల్డ్ మెడల్ అందజేశారు.

### ఘనంగా నెహ్రూ జయంతి

**కొణిజర్ల:** పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యా యులు కె.మార్క్  నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, లింగ, రంగు, భాష, మతం, ఆస్థి, పుట్టుక అనే తేడా లేకుండా అన్ని హక్కులకు బాలలు అర్హులని తెలిపారు.

## రూ.20 లక్షల గంజాయి పట్టివేత - ముగ్గురి అరెస్టు



పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త: స్కోడా కారులో రవాణా చేస్తున్న గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్వంచ వద్ద పట్టుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. కొణిజర్ల సమీపంలోని రాజస్తాన్ దాబాకు చెందిన అహనమద్ రాజా, మహారాష్ట్రకు చెందిన నగేష్, రాజస్తాన్‌కు చెందిన రాజును అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో సహా స్కోడా కారును సీజ్ చేశారు. ఈ దాడిలో ఎన్ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ తిరుపతి , సీఐ సర్వేశ్వరరావు, హెచ్‌సీ కరీంబాబలు, కానిస్టేబుల్ సుధీర్, హరీషన, వెంకట్, హనుమంతరావు, విజయ్‌లు పాల్గొన్నారు. పట్టుబడిన గంజాయిన విలువ రూ.20 లక్షలు ఉంటుందని తెలిపారు.

## వైరా కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

వైరా,నవంబర్14,ప్రభాతవార్త:



వైరా రిజర్వాయర్ కుడి కాల్వ 5వ నెంబర్ తూము వద్ద గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహాన్ని మంగళవారం స్థానికులు గుర్తించి వైరా పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మేడా ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహంగా గుర్తించి గత నాలుగైదు రోజుల క్రితమే వృద్ధురాలు కాల్వలో పడి మృతి చెందడంతో శరీరం కుళ్లిపోయి ఉన్న స్థితిలో ఉండటంతో అన్నం ఫౌండేషన్ శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ సభ్యులు మృతదేహాన్ని వెలికితీసి మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## న్యూలిటిల్ ఫ్లవర్ లో బాలల దినోత్సవం

వైరా,నవంబర్14,ప్రభాతవార్త: న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ నెహ్రూ చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ అందరం అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని, అభం శుభం తెలియని ఆ పసి మనుసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు అని, అందుకే దేశవ్యాప్తంగా నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సిం హారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కోదాడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ అశోక్ ఆత్మహత్య

కారేపల్లి,నవంబర్ 14, ప్రభాతవార్త :



సూర్యాపేట జిల్లా కోదాడ యూనియన్ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్న సింగరేని మండలం భాగ్యనగర్ తండా పంచాయితీ పరిధిలో గల లావుడ్యాతండాకు చెందిన గుగులోత్ అశోక్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం పై అధికారుల వేధింపులు తట్టుకోలేక ఓ బ్యాంక్ మేనేజర్ ఆత్మహత్య ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా కోదాడలో గల యూనియన్ బ్యాంక్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ అశోక్ (37) సోమవారం పై అధికారుల వేధింపులు తట్టుకోలేక తాను చనిపోతున్నట్లు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. మృతుడిది తావుడ్యాతండా గ్రామం తండ్రి బాబు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ముగ్గురు కుమారులు, రెండవ కుమారుడు అశోక్‌కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఖమ్మంరూరల్ మండలం పల్లెగూడెం గ్రామ సమీపంలో గల సాగర్ కెనాల్ గేట్లు ప్రాంతంలో నీళ్ళలో దూకి చనిపోయినట్లు వారి తోటి ఉద్యోగులకి సమాచారం అందించి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పంచనామా చేసి స్దానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. అంత్యక్రియల నిమిత్తం లావుడ్యాతండ స్వగ్రామానికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సారా విక్రయదారుడి అరెస్ట్....
## రూ. లక్ష జరిమానా విధింపు

కారేపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :




భాగ్యనగర్‌తండా గ్రామానికి చెందిన బానోత్ రాజేష్ నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్నాడనే పక్కా సమాచారం మేరకు మంగళ వారం ఎక్సైజ్ అధికారులు దాడి చేసి రాజేష్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అతని వద్ద 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. రాజేష్ 2నెలల క్రితం కూడా సారాఅమ్ముతూ పట్టుబడి తహాశీల్దార్ ఎదుట బైండోవర్ ఆయ్యాడని, ఇప్పుడు మరోసారి పట్టుబడటంతో రూ. లక్ష జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. నాటుసారా తయారీ విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

## టేకులతండాలో ఘనంగా బాలల దినోత్సవం

కామేపల్లి, ప్రభాతవార్త :



టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో ప్రధానోపాధ్యాయులు ఎం.రాజా, సహోపాధ్యా యులు సపావట్ కిషన్‌లు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గురువులపాత్రను పోషించి తోటి విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ఆకట్టుకున్నారు. స్వయం పాలన దినోత్సవంతో విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate **Payam Venkateswarlu**

Name of political party **Indian National Congress**

(Independent candidates should write "Independent" here)

Name of Election: **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **Pinapaka -110 (ST)**

I, **Payam Venkateswarlu** (name of candidate), candidate for the above mentioned election , declare for public information the following details about my criminal antecedents:


(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|
| 1 | Judicial Magistrate of First Class, Manuguru | C.No.0000406/2023 | U/Sec143,186,341 r/w 149 IPC |
| 2 | Judicial Magistrate of First Class, Yellandu | C.No.0000279/2019 | U/Sec 188,171(e) Act IPC,34(a) of TS Excise Act. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.



Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 ( public Interest Foundation & Ors. Vs. Union of India & Anr )

Name and address of candidate: **Ravi Uke**

Name of the Political party: **GONDWANA DANDAKARANYA PARTY**

Name of the Election: **Telangana State Legislative Assembly**

Name of the Constituency: **118 – Aswaraopeta (ST)**

I Ravi Uke, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| S.No. | Name of Court | Case No. and Dated | Status of Cases | Sections of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1 | Prl.Junior Civil Judge cum J.F.C.M-Kothagudem. | CC No.2225/2021 | Pending | 188, 269 IPC 3EDA, 51(B) DMA Violating of Disaster Management |
| 2 | Prl.Junior Civil Judge cum J.F.C.M-Kothagudem. | CC No.161/2022 | Pending | 143, 447, 427 r/w 149 IPC Illegal Trespass |

(B) Details about Cases of conviction for Criminal Offences : NIL

## చెరువులో చేపల పిల్లల విడుదల

*పినపాక, నవంబర్ 14, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా గల పలు పంచాయతీ శివారులో గల చెరువుల్లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చేప పిల్లలను వదిలారు. చెరువులలో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు పాల్గొని పినపాక గోపాలరావుపేట శివారులో గల చెరువులో చేప పిల్లలను వదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేపల పెంపకానికి అనువైన సమయమని, అదేవిధంగా మత్స్య కారుల సంక్షేమానికి మతస్య శాఖ కృషి చేస్తూ మత్స్య కారులను, సొసైటీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. చెరువులో నీరు సమృద్ధిగా ఉన్నందున చేప పిల్లలు పెరగడానికి అవకాశం ఎక్కువ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారులు, సొసైటీ సభ్యులు, స్థానిక పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

*పినపాక, నవంబర్ 14, ప్రభాతవార్త*

భారతదేశ మొదటి ప్రధాని నెహ్రూ జయంతి పురస్కరించుకుని మంగళవారం బాలల దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలల్లో ముఖ్య అతిథిగా ఎంఇఓ వీరాస్వామి హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని, దేశానికి దిశా నిర్దేశించేది నేటి బాలలే అన్నారు విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో సైతం రాణిస్తూ ఉన్నత విద్యావంతులుగా ఎదగాలన్నారు. పాఠశాలల్లో బాలల దినోత్సవ సందర్భంగా ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సెయింట్ మేరీస్, రాధి, శ్రీవిద్య, ఎక్స్‌లెంట్, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో, ప్రభుత్వ పాఠశాలల్లోనూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## కాసం షోరూం ఎదుట కార్మికుల నిరసన

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కాసంషోరూం ఎదుట కార్మికులు ఆందోళన చేశారు. షోరూం ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా అందులో పనిచేరసే కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, ఎవరైనా కానీ జీతాల కోసం వెళ్తే ఏం సమాధానం చెప్పడం లేదని ఆరోపించారు. షాపింగ్ మాల్ ప్రారంభంలో 120 మందికి ఉపాధి కల్పించామని గొప్పలు చెప్పుకున్నారని, కానీ నెలరోజుల్లోపు సుమారు 40 మందిని ఉద్యోగాల నుంచి తొలగించారని, జీతాలు ఇవ్వాలంటూ ఆందోళన బాటపటా ట్టమన్నారు. మంగళవారం ఉదయం షోరూం ఎదుట బైటాయించి నిరసన తెలిపారు.

## బాలల దినోత్సవ వేడుకలు

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*

స్థానిక తాతాగుడి సెంటర్‌లోని వండర్ కిడ్స్ ప్లే స్కూల్‌లో మంగళవారం బాలలదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ ఫ్యాన్సీ డ్రెస్‌లో వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగం పాఠశాల అధ్యాపకులు సాయి, పావని పాల్గొన్నారు. పిల్లలందరు వివిధరకాల దేశభక్తి నాయకుల అవతారాలలో అందరిని అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జయన మణికంఠ పాల్గొన్నారు.

## కిలారు ఇంట్లో ఎలక్షన్ కమీషన్ ప్రత్యేక అధికారి తనిఖీలు

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ బీఆర్ఎస్ నాయకుడు, రైతుబందు మండల సమితి అద్యక్షుడు కిలారు నాగేశ్వరరావు ఇంట్లో మంగళవారం రాత్రి ఎలక్షన్ కమీషన్ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్‌రావు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడి ఇంట్లో పెద్ద ఎత్తున నగదు ఉందని అనుమానంతో పోలీసుల సహకారంతో ఈ తనిఖీలు చేశారు. ఇంట్లోని బెడ్‌రూం, ఇతర గదులు, బాత్‌రూములు అన్నింటిని పరిశీలించారు. ఏమీ దొరక్కపోవడంతో వెనుతిరిగి వెళ్లారు.

## ఖమ్మంలో ప్రపంచ మధుమేహ అవగాహన సదస్సు

**-జీవనశైలి మార్పులతో షుగరు వ్యాధిని దూరం చేద్దాం**

**-ఆర్టీసీ ఖమ్మం రీజియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వి.గిరిసింహారావు**

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

ప్రపంచ వ్యాప్తంగా మానవాళిని ఆందోళనకు గురి చేస్తున్న షుగరు, బిపి, కొలెస్ట్రాల్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నివారణ కోసం ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా మధుమేహ వ్యాధిని దూరం చేద్దామని ఆర్టీసీ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎ.వి.గిరిసింహారావు సూచించారు. ప్రపంచ మధుమేహ అవగాహనదినం పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం నూతన ప్రయాణ ప్రాగణంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వరల్డ్ డయాబెటిక్ డే అవగాహన సదస్సులో డాక్టర్ గిరిసింహారావు ప్రసంగించారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగ చేయాలని సూచించారు. వ్యసనాల వైపు నుండి వ్యాపకాల వైపు మారాలన్నారు. మద్యపానం, ధూమపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండటం, క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవడం వైద్యుల సలహాలు, సూచనల ద్వారా కంటిచూపు, మూత్రపిండాల జబ్బులు, గుండె జబ్బులు, నరాల బలహీనతల వంటి ప్రమాదాలు నుండి కాపాడుకోవచ్చని, మన ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకుందాం, చర్చించుకుందా, రోజు ఓ నలబై ఐదు నిమిషాల నడకను అలవాటు చేసుకుందాం అంటూ దృశ్యాత్మకంగా డాక్టర్ గిరి సింహారావు వివరించారు. ఆధునిక జీవితంలో నడక యొక్క ప్రాముఖ్యతని తెలిపేలా గ్లోబల్ డయాబెటిక్ వాక్ కార్యక్రమాన్ని ఆర్టీసీ సిబ్బందితో కలిసి ఆయన నిర్వహించారు. బ్లూ బెలూన్లను గాలిలో ఎగురవేసి నడక యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 100 మందికి షుగర్, బీపీ, కొలెస్టరాల్, హెచ్‌బి ఎవన్సీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య అవగాహన కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్స్, పారా మెడికల్ వైద్య సిబ్బంది సహకారంతో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఖమ్మం డిప్యూటీ రీజనల్ మేనేజర్ పవిత్ర, ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, బస్ స్టేషన్ మేనేజర్ గుండపునేని రామకృష్ణ, మెడికల్ రిప్స్, వాలంటీర్స్ విజయ్, సురేష్, రాజేష్, శ్రావణ్, పూర్ణ, రవి, ఆర్టీసీ ఉద్యోగులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, గుండు మాధవరావు, వి.సీతారామారావు, రోశయ్య, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*



భారత ప్రథమ ప్రధాని చాచా నెహ్రూ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం 53వ డివిజన్‌లోని అంగన్‌వాడీలో టీచర్ జీ.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో చిన్నపిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిల్లలను చాక్లెట్లను పంపిణీ చేశారు. 16 నెలల బాలుడైన రుత్విక్‌జామ్ (రిపోర్టర్), రోజ దంపతుల మనువడు చాచా నెహ్రూ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో ఆయమ్మ నిర్మల, ఆర్.పీ విజయ తదితరులు పాల్గొన్నారు.

## వానరుల ఆకలి తీర్చిన రవిచంద్ర

*రఘునాథపాలెం ప్రభాతవార్త, నవంబర్ 14:*



ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్తున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర వానరుల ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం తన ప్రయాణంలో భాగంగా ఆకలితో నకనకలాడుతూ రోడ్డు ప్రక్కన కనిపించిన కోతులకు కారులో వెళ్తున్న రవిచంద్ర రోడ్డుపై అటూఇటూ పరుగులు పెడుతున్న వానరులను చూసి చలించిపోయారు. ఆహారం కోసం ఎదురు చూస్తున్న కోతులకు అరటిపండ్లు అందించి ఆదర్శంగా నిలిచారు.

## - స్వచ్ఛంద సేవల్లో వివిసి ట్రస్ట్ ఆదర్శనీయం

**- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

*ప్రభాత వార్త ఖమ్మం, నవంబర్ 14:*

స్వచ్ఛంద సేవల్లో వివిసి ట్రస్ట్ ఆదర్శనీయమని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం నగరంలోని వివిసి గార్డెన్ నందు దివంతగ వంకాయలపాటి రమణప్రసాద్ 60వ జయంతిని పురస్కరించుకొని పెద్ద ఎత్తున రక్తదానం చేసి అనంతరం పేదలకు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని వేల కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలిచిన దివంగత వంకాయలపాటి వీరయ్యచౌదరి పేరుతో ఏర్పడిన ఆ గ్రూపుని వివిసి నుండి విఆర్ఎ గ్రూపుగా ఇద్దరు అన్నదమ్ములు విస్తరించారని పేర్కొన్నారు. ప్రతి సేవా కార్యక్రమాల్లో వివిసి ముందు వరసలో ఉందని ఈ ట్రస్టు ద్వారా ఒక్క పిలుపుతో 110 మంది ప్రభుత్వ వైద్యశాలలో రక్తదానం చేయడం విశేషమన్నారు. త్వరలో ముస్తఫానగర్ ప్రాంతంలో నిరుపేద విద్యార్థుల కొరకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వివరించారు. అన్ని ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన వివిసి బ్రాండ్‌ని క్రియేట్ చేసిన వీరయ్యచౌదరి లేని లోటును గుర్తుతెచ్చుకున్నారు. త్వరలో బోడేపుడి విజ్ఞాన కేంద్రం ద్వారా వైరా రోడ్‌లో జనరిక్ మెడికల్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రతి బ్రాంచి నందు సేవా కార్యక్రమాలు చేపడుతూ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉద్యోగులను సన్మానించారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా హాజరై రమణప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డైరెక్టర్లు వంకాయలపాటి వీరేన్‌చౌదరి, వికాస్‌చౌదరి, ఆదిత్యచౌదరి, సంస్థ ఛైర్మన్ ద్రౌపతి, జియలు , సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఎన్నికల పట్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించేందుకు ఫ్లాగ్ మార్చ్

**హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలో జరగబోయే సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఓటు పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే ఉద్దేశ్యంతో పోలీసులు బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ అధికారులు, బిఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలు 2023 లను ప్రశాంతంగా జరిపించే క్రమంలో మూడు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు నియోజక వర్గానికి చేరుకు న్నాయని తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బిఎస్ఎఫ్ బలగాలు జిల్లా యంత్రాగాలతో మమే కమై విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జీవన్ రెడ్డితో పాటు సిఐలు బర్పాటి రమేష్,



బొల్లం రమేష్, కిషోర్, ఎస్ఐలు శ్రీధర్, రాజేష్, రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ప్రణవ్ కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, ఉప్పల్, ఉప్పులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ళు, కోలాటాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉందని అన్నారు. మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహిళలు సుబిక్షంగా ఉంటేనే ఇల్లు చక్కదిద్దుతుందని తద్వారా గ్రామం, రాష్ట్రంతో పాటు దేశం కూడా సుబిక్షంగా ఉంటుందని మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా మహిళలకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెల నెల రూ. 2500 అకౌంట్ లో జమ చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం చేసే విధంగా అవకాశం కల్పించామని, మహిళలు అరిగోస పడకుండా ఉండటానికి రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను కూడా అందిచేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మహిళలు ఆనందంగా ఉంటే అన్ని రంగాలలో ముందుకు వెళ్తారని, మహిళా మూర్తులంతా ఏకమై మీ బిడ్డ లాంటి నన్ను ఆశీర్వదించాలని, మహిళా మణులను కోరారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, తిప్పారపు యుగంధర్, వంశీ, జనగాని శివకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**కమలాపూర్, ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో బిజెపికి భారీ షాక్ తగలినట్లైంది. బిజెపి నుంచి పలువురు నాయకులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి దేశరాజుపల్లి గ్రామంలోని బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి పాషా, కార్యదర్శి సదయ్య, బూత్ అధ్యక్షుడు కృష్ణలతో పాటు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఆకర్షితులైన చాలామంది బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల రవీందర్ రెడ్డి, శైలజ, నాగేంద్ర, దాసరి రమేష్, గుబిరె సుగుణాకర్ రావు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, ప్రదీప్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంకు వారి అవగాహన సదస్సు



**జూలపల్లి, ప్రభాతవార్త :** కేడీసీసీ బ్యాంకు వారి అవగాహన, ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బ్యాంకు వినియోగదారులకు కేడీసీసీ బ్యాంకు ద్వారా క్రాప్ లోన్స్ 7 శాతం వడ్డీ, లాంగ్ టర్మ్ లోన్స్ పై 10.5 శాతం వడ్డీకీ రుణాలను అందిస్తున్నామని, ఫిక్స్డ్ డిపాజిట్‌పై 7.5 శాతం వడ్డీ ఇస్తున్నామని, ప్రతి ఒక్కరూ నార్మల్, ఆక్సిడెంటలు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్రీలత, సూపర్వైజర్ చెంద్రా రెడ్డి, ఎఫ్ఎల్ సి అనిల్, ఏఈవో శ్రీవాణి, సీఈవో సురేష్, స్టాఫ్ అసిస్టెంట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులు కన్న కళలను నిజం చేయాలని ఎలిగేడు మండలం లాలపల్లె ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొల్లం ప్రవీణ్ అన్నారు. మంగళవారం భారతదేశ తొలి ప్రధానమంత్రి నెహ్రూ పుట్టినరోజు పిల్లల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగిన విద్యావంతులను ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలన్నారు. నెహ్రూకు పిల్లలన్న గులాబీలు అన్న అమిత ప్రేమ ఉండడం వల్లనే నెహ్రూ జయంతిని చిల్డ్రన్ డే గా జరుపుకుంటామని పిల్లలకు వివరించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించడం మానసిక ధైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునీత, అంగన్వాడీ కార్యకర్త వసంత లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :**



దేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రం-2లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంకోజు పద్మారాణి ప్రీస్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీణాధరిలో బాలల దినోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, బాలల హక్కులను గురించి వివరించారు.

## ధర్మపురిలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

**ధర్మపురి, ప్రభాతవార్త :** ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలో మంగళవారం సెంట్రల్ ఫోర్స్ దళాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక పటేల్ గార్డెన్ నుండి బిఎస్ఎఫ్ దళాలు ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి స్థానిక గాంధీ, నంది, అంబేద్కర్, వివేకానంద విగ్రహాల మీదుగా వెళ్లి స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ భీంరావ్, డిఎస్పీ రవీంద్రకుమార్, బిఎస్ఎఫ్ డి ఎస్పీలు సురేష్, దీపాంకర్, స్థానిక సిఐ రమణమూర్తి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కథలే జీవితాన్ని తీర్చిదిద్దుతాయి : ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం

*చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:*

కథలు విద్యార్థులలో విలువలను పెంపొందించడమే కాకుండా వారి జీవితాలను తీర్చిదిద్దుతాయని ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం అన్నారు. మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల సాహితి వేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు,బాలల కథలను పిల్లలచే ఆవిష్కరింపజేసి మాట్లాడారు.చిన్నతనంనుండే ఇటువంటి కథలను చదవడంవల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. రజయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగిన పౌరులుగా ఎదిగేందుకు కథలు ఎంతగానో దోహద పడతాయని,ప్రతి రోజు గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు.విద్యార్థులు మాట్లాడుతూ మాచేతులమీదుగా ఆవిష్కరించడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. పుస్తకంలోని కథలను తెలుగు ఉపాధ్యాయులు జి.అలివేలు సమీక్షిస్తూ బుచ్చిరెడ్డి సార్ రాసిన బంతిపూలు కథలు చాలా బాగున్నాయని, ప్రతి కథకు ఆకర్షనీయమైన బొమ్మలు



ఉన్నాయని పేర్కొన్నారు.బడిలో బలగం, అమ్మకోసం, నక్కమోసం , మొత్తం 21 కథలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత , వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, , నరసింహారావు, నాగశ్రీ,విజయలక్ష్మి,భార్గవి, సోఫియా, సరిత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి

### ...ఘనంగా బాలల దినోత్సవం

*దేవరకొండ,14నవంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి , ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ , స్పోర్ట్స్ అసోసియేషన్ సిబ్బందితో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్‌విటి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల నెహ్రూ 1889 నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించారని , అతను గులాబిలను, చిన్నారులను చాలా ఇష్టపడేవారని అన్నారు. స్వాతం




త్ర్యం కోసం ఎంతో పోరాడారని, అలాంటి మహనీయులను మరువరాదని, వారి జయంతి, వర్ధంతిలను తప్పనిసరిగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ డైరెక్టర్ రాజకుమార్‌రెడ్డి శేఖర్, రాజ్‌కుమార్, వెంకట్,గ్రీన్ క్రాస్ శేఖర్, డ్యాన్స్ మాస్టర్ జగన్,రగ్బీజిల్లా సెక్రటరీ పృధ్వి, రమేష్,పిఈటి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది వెంకటరాములు, మహేందర్, పిఈటి రజిత, లీలావతి, రమేష్,సందీప్, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14:*



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన అనుముల మండలం పంగవానికుం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా లప్రకారం పెద్ద వూర మండడలం పర్వేదుల, సుద్దభావితండా గ్రామానికి చెందిన చెందిన రమావత్ బాలు అనే యువకుడు హాలియాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా అశీర్వాద సభకు హాజరై తిరుగ ప్రయాణంలో బైక్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మరొక యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుతొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. శోభన్‌బాబు తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవం

*చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:*




స్థానిక సన్‌షైన్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ నెహ్రూ బాలలకోసం తన అమూల్యమైన సమయాన్ని కేటాయించే వారని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో తలి దండ్రులు వారి పిల్లలతో కొంత సమయాన్ని గడపాలని, విద్యార్థిని ,విద్యార్థులతో కలిసి ఆనందంగా ఉండాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధులు, భరతమాత, సైనిక వేషధారణలతో , సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సదరు ఉత్సవాలు

*బీబీనగర్, నవంబర్ 14 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలో యాదవ యువకుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోహిన్, కాసుల రఘునందన్‌గౌడ్, ఎలుగల నరేందర్, నరసింహారెడ్డిలు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చిట్యాల రూరల్,నవంబర్ 14, ప్రభాతవార్త:*



జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్యాంకర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటన ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం, తుమ్మలపెన్‌పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టసముద్రంకు చెందిన సల్లగుండ్ల సైదులు సోమవారం రాత్రి హైద్రాబాద్ నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈక్రమంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామశివారుకు రాగానే జాతీయ రహదారిపై అజాగ్రత్తగా నిలిపి ఉంచిన పాల ట్యాంకర్‌ను వెనుక నుంచి వేగంగా ఢికొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సల్లగుండ్ల సైదులు (33)కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వానికి తరలించారు. మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# గాంధీజిలో ఘనంగా నెహ్రూ జయంతి

*చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:*



బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం గాంధీజీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఆధ్యాపకులు డైరెక్టర్ సరికొండ వెంకన్న, పాలకూరి కిరణ్, బోడ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనలో మానసికప్రశాంతత

### -సతీష్ గురు మూర్తి

*చింతపల్లి ప్రభాతవార్త:*



దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల ఎన్నికల వ్యయ అధికారి సతీష్ గురుమూర్తి అన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి, దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి, సాయి చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట డిటీ అర్షద్, ఆర్ఐ యాదయ్య, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# బిసి గురుకులంలో ఉపాద్యాయ దినోత్సవం

*నాగార్జునసాగర్, నవంబర్14, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రిన్సిపల్ రజనీకాంత్ ఆయన చిత్ర టానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులు సమావేశంలో పాల్గొని వారి బోధన అనుభవాలను సమావేశంలో అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి రమేష్, నరేష్, నాగరాజు, సురేష్, గాయత్రి, చంద్రకళ, సైదమ్మ, మంగ తదితరులు ఉన్నారు.



# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్ చెక్ చేసిన పోలీసులు

*మునుగోడు నవంబర్ 14 ప్రభాతవార్త*

ఎన్నికల నిర్వహణలో చెక్‌పోస్ట్‌ల వద్ద నిర్వహించే తనిఖీలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్‌ని గూడపూ ర్ చెక్ పోస్టులో ఆపి పోలీసులు తనిఖీ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వెళుతున్న రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్‌ని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వీడియో సర్వేలెన్స్ టీం అధికారులు తనిఖీని వీడియో రికార్డింగ్ చేశారు.



## సామాజిక సేవలో ఇడుపుల రాజు

<u>*జూలూరుపాడు, నవంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



మండలానికి చెందిన ఇడుపుల రాజు సామాజిక సేవలో ముందడుగు వేస్తున్నారు. తన వంతుగా ఇటువంటి చనిపోయిన కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అంతేకాకుండా రాజు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తదానం అందించి ఎందరో ప్రాణాలను నిలిపారు. అంతేకాకుండా పలువురు పేద విద్యార్థులను చదివించడంలో తనవంతు సహాయం అందిస్తున్నారు. మండలంలోనే కాక చుట్టుపక్కల మండలాలైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలో సైతం సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. సామాజిక సేవలో ముందడుగు వేస్తున్న ఇడుపుల రాజును మండల ప్రజలతో పాటు జిల్లా ప్రజలు సైతం అభినందిస్తున్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

<u>*ములకలపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :*</u>

మండల పరిధిలోని కమలాపురం, తిమ్మంపేట పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కమలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో అధ్యక్షుడు కేదారేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు నిర్వహించారు. జాతీయ నేతల పుట్టినరోజులు, బాలల దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తొలుత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి క్లబ్ బాధ్యులు బహుమతులు అందజేశారు. అదేవిధంగా తిమ్మంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు హెచ్‌ఎం బి.శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించి ఉపాధ్యాయులుగా మారి తోటి వారికి తరగతిగదుల్లో పాఠాలు బోధించి అలరించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేసి బాలల దినోత్సవం విశిష్టత వివరించారు. ఈ కార్యక్రమాల్లో క్లబ్ బాధ్యులు తిరుపతిరెడ్డి, కొమ్ము నాగరాజు, విస్తావత్ దస్రు, చిట్టూరి రంజిత్, జగన్, ఉపాధ్యాయులు కాంతారావు, ఊరబెద్ది వెంకన్న, విద్యార్థులు, తల్లిదండ్రులు, తిమ్మంపేటలో ఉపాధ్యాయులు కిరణ్, చారి, ముత్తేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

<u>*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14 :*</u>



మణుగూరు మండలంలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పలు పోటీల్లో గెలుపొందినందుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రుకు పిల్లలన్న, గులాబి పులూ అన్న ఆయనకు ఎంతో ఇష్టమని, ఆయన పుట్టిన రోజు బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం ఘనంగా జరుకుంటామని అన్నారు. నేటి బాలలే రేపటి భారత భవిష్యత్తు అని జవహార్‌లాల్ నెహ్రూ అన్నారని అన్నారు. పిల్లలను ప్రతి రంగంలో ముందు ఉండేలా ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## హాస్టల్‌లో హెల్త్ క్యాంపు

<u>*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14 :*</u>



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని లంక మల్లారం గ్రామంలో గల టీటీడబ్ల్యూసీజేఆర్ గర్ల్స్ హాస్టల్ నందు హెల్త్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం డాక్టర్ శివకుమార్ పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జానకీ, రాంప్రసాద్, సుమా, రవి, శైలజా తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రేగా

<u>*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14 :*</u>



మణుగూరు మండలం, మున్సిపాలిటీలో మంగళవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమ్ముగూడెం, కొత్తకొండాపురం, గాంధీబొమ్మ సెంటర్, చిక్కుడుగుంట, రామానుజవరం గ్రామాల్లో మృతుల కుంటబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు గౌతమీ స్ఫూర్తి ఆర్థికసాయం

<u>*అశ్వాపురం,నవంబర్14,ప్రభాతవార్త.*</u>

అశ్వాపురంలోని మురికిపూడి నాగరాజు కూతురు యన్విత(6) తలసేమియా వ్యాధితో బాధపడుతోంది.చిన్నారి వైద్యఖర్చులకు గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు మంగళవారం బాధితురాలి తండ్రికి 10వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. చవిటిగూడెంకు చెందిన ఎం సత్యనారాయణ వృద్ధుడు మోకాలికి శస్త్రచికిత్స చేయించుకొని మందులు వాడేందుకు ఆర్థికస్థోమత లేక ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు 10వేల రూపాయల నగదును అందజేశారు.నగదు అందజేసినవారిలో ఫౌండేషన్ సభ్యులు కె సోమయ్య ఇ నారాయణరాజు ఎ వెంకటరావు వున్నారు.

## ఘనంగా పండిట్ నెహ్రూ జయంతి వేడుకలు

<u>*అశ్వాపురం,నవంబర్14,ప్రభాతవార్త.*</u>

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతివేడుకలను మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కొన్ని పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు.రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ ఉపాధ్యాయినిలు గీత జ్యోతి మమత గీత కల్పన కార్తికేయ రుధా గౌతమి నాగమణి ఉదయశ్రీ విద్యార్దినీ విద్యార్దులు పాల్గొన్నారు.






## ఘనంగా బాలల దినోత్సవం

<u>*చంద్రుగొండ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



మండలంలోని పోలీస్ స్టేషన్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆయనకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మండలంలోని ప్రతిభ పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలు అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యాలయం కరస్పాండెంట్ ఖాజా హుస్సేన్, ఇంచార్జి పర్వీన్, ఉపాధ్యాయులు షబానా, తాతారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రు జయంతి వేడుకలు

<u>*జూలూరుపాడు, నవంబర్ 14 - ప్రభాతవార్త:*</u>



పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలల జూలూరుపాడులో నెహ్రు జయంతి సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పాటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఆయన చేసిన త్యాగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, సీతారాములు, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ఘనంగా కార్తీకమాస పూజ

<u>*జూలూరుపాడు, నవంబర్ 14 - ప్రభాతవార్త:*</u>

కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం ఉదయం మండలంలోని వివిధ దేవాయాల్లో కార్తీకమాస పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. వేకువ జామున పాపకొల్లు శివాలయంలో పూజారి మధుకుమార్ శర్మ శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగన్నపాలెం ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ పూజారి మాదిరాజు సాయికృష్ణ శర్మచే ఆంజనేయ స్వామికి ఆకుపూజ, సాయంత్రం ఆకాశదీపాన్ని వెలిగించారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్స్, షూస్ అందజేసిన ఏఎస్పై

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం ఏఎస్పై వై.వీ.వీ.సత్యనారాయణ యూనిఫాం, షూస్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ శైలేందర్ చేతులమీదుగా వితరణగా అందజేశారు. వై.వీ.వీ.సత్యనారాయణ వృత్తిరీత్యా పోలీసు అయినా పలువురికి సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఈ క్రమంలోని ఆసుపత్రి సిబ్బందికి సహాయం చేశారు. ఎన్నో ధార్మిక కార్యక్రమాలలో దేవాలయాలకు, పాఠశాలల్లో విద్యార్థులకు, ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ సహాయ సహకారాలు అందించే మంచి మనస్సు వాడని బూర్గంపహాడ్ మండల ప్రజలు ప్రశంసిస్తూ అభినందిస్తున్నారు.

## ఉచిత పథకాలు, హక్కుల అమలుకు డిమాండ్ చేయండి -పాయం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలంలోని కేశవపురం గ్రామపంచాయతీలో తుర్రం



నరసింహారావు అధ్యక్షతన మంగళవారం జరిగిన గోండ్వానా సంక్షేమ పరిషత్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలో ఎన్నికల వేడి రాజకీయ ప్రధాన పార్టీల మధ్య జరుగుతున్న చదరంగంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో అమాయక ఆదివాసీలు జీవనం కొనసాగిస్తూ ప్రత్యేకమైన సాంస్కృతిక సాంప్రదాయాలు పాటిస్తూ మాటకు కట్టుబడి నమ్మిన సిద్ధాంతాలకు విలువనిస్తారని అన్నారు. కార్పొరేట్ చేతుల్లో కీలు బొమ్మలుగా ఉన్న బూర్జువా పార్టీలు ఎన్నికల సమయంలో ఆదివాసీ గ్రామాలను పార్టీలు సంతరిస్తూ ఉచిత పథకాలు హామీలతో ఆదివాసీలు ఓట్లను దండుకోవడానికి వస్తున్నారని విమర్శించారు. ఆదివాసీలకు ఉచిత పథకాలు కాదు .. విద్యా, వైద్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉద్యోగ భద్రత, మౌళిక సదుపాయాలు షెడ్యూల్ చట్టాలు అమలుకు భరోసా కల్పించని రాజకీయ పార్టీలకు ఆదివాసుల ఓట్లు అడిగే నైతిక హక్కుల లేదని ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో తుర్రం శ్రీకృష్ణ, తుర్రం కొటేష్, కల్లూరి నాగరాజు, తుర్రం వెంకన్న, తుర్రం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు తన సిబ్బందితో కలిసి మంగళవారం నర్సాపురం గ్రామశివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా నాటుసారాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి కంగారు పడుతూ కనిపించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా వారి వద్ద 30 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. గుండివారిగూడెం గ్రామానికి చెందిన మాలోత్ రామపతి, బోడ రాంబాబుగా గుర్తించారు. వారిద్దరితో పాటు నాటుసారాను ద్విచక్రవాహనాన్ని స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బ్రిలియంట్‌లో అంబురాన్నంటిన బాలల సంబురాలు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు నవంబర్ 14 చాచా నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యాసంస్థల చైర్మన్ బీఎస్ఆర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు గత మూడు రోజులుగా ఆటలు, పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు 9 విభాగాలలో ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంతో కోలాహలంతో ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కిడ్స్, వివిధ ఫ్యాన్సీ గెటప్‌లతో నృత్యాలతో చూపరులను ఆకట్టుకునేలా ఎంతో ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా బీఎస్ఆర్ మాట్లాడుతూ .. మన దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినంను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకుంటూ ఉంటామని, పిల్లలంటే నెహ్రూకు ఎంతో అమితమైన ఇష్టం కనుక నేటి బాలలే రేపటి పౌరులుగా దేశాభివృద్ధికి దోహదపడేలా మీరందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో మానసిక సామర్థ్యాలను పెంపొందించి వారిలో ప్రతిభను గుర్తించడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం బీఎస్ఆర్ వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బీఎస్ఆర్, హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా పాఠశాలల్లో టీచర్స్ డే వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీచర్స్ డే కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎం ఏ.వీ.రామారావు అధ్యక్షతన నిర్వహించిన టీచర్స్ డే కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వేషధారణతో తమకు కేటాయించిన తరగతి గదులలో వివిధ సబ్జెక్టులను బోధించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించారు. ఇంగ్లీష్ సబ్జెక్టును యశశ్విని, గణితంను రోహిత్, ఫిజిక్స్ సైన్స్‌ను హర్షిత, పీడీగా మహేంద్ర అనే విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణతో పాఠ్యాంశాలను బోధించారు. హెచ్.ఎం హోదాలో చైతన్య, డీఈవోగా సిద్ధార్ద్, తరగతి గదులను పరిశీలించి వారు బోధిస్తున్న పాఠ్యాంశాల తీరుపై పరిశీలించారు. అలాగే పాఠశాల ఎస్ఎంసీ సభ్యులు టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల వేషధారణతో చక్కగా బోధించారని ఉత్సాహంగా టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారని పాఠశాల హెచ్.ఎం రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు షేక్ హుస్సేన్ అహ్మద్, సరిత, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యనారాయణ, రామకృష్ణ, మైఖేల్, శాస్త్రీ, కోటేశ్వరి, సరోజిని, రజిని, పలువురు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

-రామచంద్రునిపేటలో : మండల పరిధిలోని రామచంద్రునిపేట గిరిజన బాలికల సంక్షేమ, ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ తరగతులకు పాఠ్యాంశాలు బోధించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పడం ఎంతో ఆనందంగా ఉందని తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి అంటే ఏంటో తెలిసిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం డీ.వీరమ్మ, పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎఫ్ విద్యాసంస్థలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో మంగళవారం బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. బాలల దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు విద్యాసంస్థల వ్యవస్థాపకుడైన దివంగత మాగంటి సూర్యం మనువడు మాగంటి సూర్య చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాగంటి సూర్యంబాబు మాట్లాడుతూ .. విద్యార్థి దశలో విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక క్రీడా రంగంలో కూడా తగిన ప్రోత్సాహం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు సాంస్కృతిక క్రీడా పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గుర్తుచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలో మానసిక ఉల్లాసంతో పాటు వారిలో దాడి ఉన్న కలను కూడా ప్రపంచానికి తెలియజేసే అవకాశాన్ని కల్పించిన వారమవుతామని అన్నారు. దివంగత మాగంటి సూర్యం చిన్నారులతో అత్యంత ప్రేమతో మెలిగే వారని, బాలల దినోత్సవం అంటే ఆయనకు ఒక ముఖ్యమైన పండుగలా నిర్వహించే వారిని, ఆయన ఆశయ స్పూర్తితో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఎప్పటికి అవి కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, రమేష్‌బాబులతో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# సర్వజ్ఞ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుక

ఖమ్మం,నవంబర్ 1, ప్రభాతవార్త :

బాలల దినోత్సవం సందర్భంగా సర్వజ్ఞ స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్స్ కె నీలిమ, ఆర్వీ నాగేంద్రకుమార్‌లు పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె నీలిమ మాట్లాడుతూ.... బాలల బంగారు భవిష్యత్తులోనే భారతదేశ భవితవ్యం ఆధారపడి ఉంది. దేశ భవితవ్య నిర్మాణం జరిగేది పాఠశాలల్లోనే గాని, పార్లమెంట్‌లో కాదు అన్న నెహ్రూ మాటలు విద్యార్థులకు గుర్తు చేసి విద్యార్థులను ఉద్దేశించి మీరు కూడా నెహ్రూ అంతటి గొప్పవారు కావాలని ఉన్నత స్ధానాలకు చేరుకోవాలని ఆశించారు. అనంతరం డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ..... భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన మొట్టమొదటి ప్రధానమంత్రి మన



నెహ్రూనేనని ఆయనకు పిల్లలంటే అమితమైన ఇష్టమని, నవంబర్ 14న ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా గుర్తించాలని చాచా నెహ్రూ చెప్పారని, అందుకే మనం నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థులకు పునాది పాఠశాల అని నేటి విద్యాలయాలే ఆధునిక దేవాలయాని నెహ్రూ అన్న మాటలను కూడా వారు గుర్తు చేశారు. ఈ వేడుకలలో విద్యార్థులు దేశం కోసం ప్రాణాలర్పించిన చాచా నెహ్రూ గాంధీజీ, వివిధ నాయకుల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు విద్యార్థులలో ఎంతో ఉత్సాహాని చ్చాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం అద్యంతం ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఔదార్యం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీలో గల కారుణ్య అనాథ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు వంట చేసుకోవడానికి గ్యాస్ స్టవ్ లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి రూ.5వేల విలువ గల గ్యాస్ స్టవ్‌ను వితరణగా అందజేశారు. అదేవిధంగా ఆశ్రమంలో ఎమ్మెల్టీ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థిని అయిన శాంతికు పరీక్షల ఫీజు నిమిత్తం రూ.1,500ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల మురళి మాట్లాడుతూ .. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయం కల్పించి, వారి బాగోగులు చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకుడు సునీల్ సేవలు మరువలేనివని అన్నారు. దాతలు ముందుకు వచ్చి కారుణ్య అనాథ పిల్లల కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కోమటిరెడ్డి చైతన్య, శ్రీకాంత్, నవీన్, చందు, సర్వేశ్, బాలరాజు, అఖిల, లలిత, శ్రీవిద్య, చైతన్య, నాగరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలోని దళితులందరికి దళితబంధు సీఎం హామీపై దళిత సంక్షేమ సంఘం హర్షం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంల్లో దళితులు ఎటువంటి రాజ్యాంగ పరమైన హక్కులు లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా దుర్భరమైన జీవితం గడుపుతున్న ఏజెన్సీ దళితులందరికి దళిత బంధు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దళిత సంక్షేమ సంఘం తరుపున హర్షం వ్యక్తం చేస్తున్నామని దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్దా పిచ్చయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కొత్త కాలనీలో జరిగిన సమావేశంలో ముద్ద పిచ్చయ్య పాల్గొని మాట్లాడుతూ .. గత ప్రభుత్వాలు ఏజెన్సీలోని దళితులను సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఓట్లకు మాత్రమే వాడుకునే వారని, ఇటువంటి తరుణంలో సోమవారం బూర్గంపహాడ్ మండలంలో జరిగిన బహిరంగ సభలో పినపాక, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులైన రేగా కాంతారావు, డా.తెల్లం వెంకట్రావులు ఈ ఏజెన్సీ ప్రాంతాల్లో దళితులు ఎటువంటి హక్కులు లేకుండా జీవిస్తున్నారని, వారికి దళిత బంధు పథకం పూర్తిగా దళితులందరికి అమలు చేయాలని కోరగా దళిత బంధు పథకాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని ఈ ఏజెన్సీ ప్రాంత దళితులందరికి దళిత బంధు ఇస్తానని హామీ ఇచ్చారని, ఏజెన్సీ దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళిన రేగా కాంతారావుకు, తెల్లం వెంకట్రావుకు దళిత సంక్షేమం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తు న్నామని అన్నారు. ఎం.రాజమ్మ, ఎం.పుల్లమ్మ, జీ.వెంకటరమణ, ఎం.పాల్, సౌత్ ఇండియా చమార్‌మూమెంట్ నాయకులు ఎం.రోహిత్, పాల్గొన్నారు.

## శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం మొదటి రోజు పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా ఆకాశదీపం కార్యక్రమాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పలువురు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



మంగళవారం స్థానిక చిన్న హై స్కూల్ నందు బాలల దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయ మూర్తి ఎం.వెంక టేశ్వర్లు మాట్లాడుతూ.. వివిధ చట్టాల కోసం విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశ నుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఒక నెహ్రూ వేశాధారణలో ఉన్న బాలుడికి జడ్జి ప్రేమగా పుష్పగుచ్చాన్ని అందించారు. ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు అవులూరి సత్యనారాయణ, పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమలరావు, సంకా నర్మద, ఎం.వి.రమ, భాషం శారద, లీగల్ ఎయిడ్ లాయర్ దాట్ల సంధ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపారావు, కోలపూడి ప్రసన్న, అధ్యాపకులు, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఉబ్బల రమేష్, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తీర ప్రాంతాలను సందర్శించిన డిఎస్‌పి

పినపాక, నవంబర్ 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని గోదారి నది అనుకుని ఉన్న పలు తీర ప్రాంతాలను మణుగూరు డిఎస్‌పి రాఘవేంద్రరావు స్థానిక ఇ.బయ్యారం సిఐ శివప్రసాద్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. టి.కొత్తగూడెం, భూపతిరావుపేట గ్రామాల అనుకని ఉన్న గోదావరి తీర ప్రాంతాల్లో వారు సందర్శించి పడవలు నిర్వహణ జరిగే వ్యక్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారితో డిఎస్‌పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ పడవలలో ప్రయాణించే వ్యక్తుల్లో ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసు శాఖాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

### - ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, నవంబర్ 14 - ప్రభాతవార్త:

ప్రజలందరూ తమ ఓటుహక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. కొత్తగూడెం మార్కెట్ యార్డు నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు మంగళవారం రాత్రి కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లాగ్‌మార్చ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్‌కు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో పట్టిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలుజరిగే విధంగా అన్ని విధాలుగా చర్యలు చేపడతామని అన్నారు. ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్‌లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

పినపాక, నవంబర్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుమ్మడి గాంధీ అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశంలో పలు పంచాయతీలకు చెందిన సర్పంచులు హాజరు కాలేదు. ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. సమావేశంలో భాగంగా గ్రామాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను సర్పంచులు, ఎంపిటిసిలు సభ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇస్తూ ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎ ంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, పోలీసు శాఖ, అటవీ శాఖ, ఇరిగేషన్, ఐసిడిఎస్ పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



# యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



మంగళవారం ఎస్‌వీసీసీపీ అవేర్‌నెస్స్ ప్రొగ్రామ్ మదర్ తెరిస్సా డిగ్రీ కాలేజీ భద్రాచలం నందు నోడల్ అధికారి పి.సమయ్య, సహాయ నోడల్ అధికారి సిహెచ్.వీరరాజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా యువతకు ఓటు హక్కును ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాని పరిరక్షించడానికి యువత నడుము భిగించాలని, దేశ భవిష్యత్తును పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.నాగేశ్వరావు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# ఎన్నికల కౌంటింగ్‌కేంద్రం తనిఖీచేసిన జనరల్ అబ్జర్వర్లు

జనగామ, నవంబరు 14 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం సాయంత్రం జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కె.రాజమణి ఐఏఎస్, రవిష్‌గుప్తా ఐఏఎస్, జిల్లా పోలీస్ అబ్జర్వర్ సుజిత్‌కుమార్ ఐపీఎస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాం లతో కలిసి జిల్లా కలెక్టరేట్‌లోని కంట్రోల్‌రూమ్‌లను, అదేవిధంగా పెంబర్తిలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని, చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా సంబంధిత అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తికి గాయాలు

బచ్చన్నపేట, నవంబరు 14 ప్రభాతవార్త :

మండలం లోని ఆలీంపూర్ గ్రామానికి చెందిన గుండెని జంపయ్య ప్రమాదవ శాత్తు కరెంటు షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం వ్యవసాయ పనులకోసం బావివద్దకు వెళ్లగా పక్కన వరిపొలంలో షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చేలరేగాయని, వాటిని ఆర్పబోయే క్రమంలో ప్రమాదవశాత్తు సర్వీసు వైరు తగిలి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు స్థానిక సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి తెలిపారు.

# జిల్లాలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జనగామ టౌన్, నవంబరు 14 ప్రభాతవార్త :




జనగామ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో సాంస్కృతిక పోటీలు నిర్వహించి బాలలకు బహుమతులు, స్వీట్లు అందచేశారు. జనగామ పట్టణంలోని అగాపే గుడ్ షెఫర్డ్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాసనసభ ఎన్నికల దృష్ట్యా విద్యార్థులలో ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు గాను ప్రత్యేక ఆకర్షణగా మాక్‌పోలింగ్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆట, పాట, ఫ్యాషన్ షోతో అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జయమణి జాన్ మాట్లాడుతూ పిల్లలు అన్నింటా ముందుండాలని, నేటిబాలలే రేపటి భావిభారత పౌరులు అని, అన్నింటిలో పిల్లలను ప్రోత్సహించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తాటిరాజు, ఇన్‌చార్జి వి.శ్రీనివాస్, కె.కృష్ణమూర్తి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**

బచ్చన్నపేటలో ఉన్న వాణి హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ దేశానికి దిశ, దశ నిర్దేశించేది బాలలేనని, ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రతీ ఒక్కరు చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు మేకల శ్వేతరెడ్డి, వడ్డేపల్లి శ్రీలత, పద్మ, నవనీత, రవలి, అను, స్వాతి, బీనా, బాబు, అజయ్, ప్రవీన్, అనిల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**- తరిగొప్పులలో..:**

మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రామ్‌చందర్ ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కళోత్సవ్‌లో మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జఫర్‌గడ్, నవంబరు 14 ప్రభాతవార్త :



స్థానిక మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు కళా ఉత్సవ్-2023 జిల్లాస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈసందర్భంగా మంగళవారం జరిగిన కళోత్సవ్ జిల్లాస్థాయి పోటీలలో భాగంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల జఫర్‌గడ్ విద్యార్థులు అయిన సిహెచ్.రుత్విక్, బాదవత్ అఖిల, సోలడ్రామా, ఈవెంట్‌లో మొదటి బహుమతి గెల్చుకోగా, కావ్య మ్యూజిక్‌లో మొదటి బహుమతి పొందింది. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులను వారి ప్రతిభను గుర్తించి వారిని పోటీల్లో గెలుపొందేలా శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్ కట్కూరి, భూక్య నరేష్‌ను విద్యార్థులను అభినందించారు. ఈనెల 15న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొనబోతున్నారని తెలియచేశారు.

# మానవత్వానికి మరోపేరు వాస్విక్ ఫౌండేషన్

బచ్చన్నపేట, నవంబరు 14 ప్రభాతవార్త :



తెలంగాణతోపాటు ఇతర రాష్ట్ర, దేశాలలో ఎన్నో సామాజిక సేవలు చేస్తున్నటువంటి వాస్విక్ ఫౌండేషన్‌ను మానవత్వానికి మరోపేరుగా చెప్పుకోవచ్చునని బచ్చన్నపేట నోడల్ ఆఫీసర్ మూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్‌చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు వాస్విక్ ఫౌండేషన్ నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా రామచంద్రాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆడుకోవడానికి పార్కులో ఆటవస్తువులను అందించారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డి విద్యార్థులకు పండ్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ సుధాకర్, ఉపాధ్యాయులు ఐలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలకులతో సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :



జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయ మినీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు కె.రాజమణి ఐఏఎస్, రవిష్‌గుప్తా ఐఏఎస్, గన్నత్‌ర్ఘూ ఐఆర్‌ఎస్, తులేశ్వర్‌ప్రసాద్, జిల్లా పోలీస్ అబ్జర్వర్ సుజిత్‌కుమార్ ఐపీఎస్, డీసీపీ సీతారాం లతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రతీ విభాగానికి సంబంధించిన ఎన్నికల నోడల్ ఆఫీసర్లు ఎన్నికల విధులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తీసుకుంటున్న చర్యలు విధులపై వారికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య వివరించారు. ఈసందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు కె.రాజమణి మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతీ విషయంలో నోడల్ అధికారులు, కేంద్ర ఎన్నికల సంఘం సూచనలు పాటిస్తూ విధులు పక్కాగ జిల్లా ఎన్నికల అధికారులు నిర్వహించాలన్నారు. జిల్లాలో భద్రత చర్యలు, చెక్‌పోసుట నిర్వహణ, సీజింగ్ వివరాలు, మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా, కంట్రోల్‌రూమ్‌ల నిర్వహణ, పోలింగ్‌కేంద్రాలలో మౌళిక వసతుల కల్పన, వెబ్‌కాస్టింగ్, వీడియో సర్వేలైన్స్ సిస్టమ్, తదితర అంశాలపై జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు వారు సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సీ-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలన్నారు. పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ సాధారణ పరిశీలకుడు రవీష్‌గుప్తా ఐఏఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి పనులు ప్రశాంత వాతావరణంలో పక్కాగా జరుగుతన్నాయని, ఎన్నికల నిర్వహణకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ఫోన్ నంబర్లకు కాల్ చేయవచ్చునని, సూచించిన సమయాలలో కలవచ్చునని, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అభ్యర్థుల వ్యయ ప్రణాళికలు పక్కాగా ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించుకోవాలని ఎన్నికలు పూర్తయిన సమయంలో అన్ని పరిశీలించడం జరుగుతుందని అబ్జర్వర్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతీ పనిని పక్కాగా స్వయంగా పరిశీలించడం జరుగుతుందని, ప్రతినిత్యం నివేదికలు తెప్పించుకోవడం జరుగుతుందని అబ్జర్వర్లకు ఆయన వివరించారు. సమావేశంలో సహాయ ఎన్నికల అధికారిణి సుహాసిని, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, రఘుచందర్, శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో రవీందర్, జిల్లా ధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కులపై అవగాహన సదస్సు

**- ప్రజా చైతన్య యాత్ర**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నియోజక వర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి పాల్గొన్నారు. రామగుండం నియోజక వర్గ పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచే గోదావరిఖనిలోని సీతానగర్, రాంనగర్, వినోద నగర్, మార్కెట్ ఏరియా, హనుమాన్ నగర్, శివాజీనగర్, చౌరస్తా ఏరియా, విఠల్ నగర్, 5వ ఇంక్లయిన్ చౌరస్తా ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మెప్మా సిఓలు, జూనియర్ అసిస్టెంట్‌లు, మున్సిపల్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ట్రాన్స్ జెండర్‌లు, ఆర్‌పిలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా నల్ల మనోహర్ రెడ్డి. పెద్దపల్లి పట్టణంలోని బండారికుంటకు చెందిన సార్ల భార్గవ కుమారుడు 3 సంవత్సరాల సార్ల కార్తీక్ బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో బాధపడుతూ హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా బిల్ 28లక్షల 60వేలు అయ్యింది. వారు 9లక్షల 60వేలు చెల్లించగా, మిగతా 19లక్షల రూపాయలు ఎన్‌జిఓ ద్వారా యువజన నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి ఇప్పించి, ఆ కుమారుని ప్రాణానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ బాలుడు ఆసుపత్రి నుంచి డిస్‌ఛార్జ్ కాగా, ఈ మేరకు సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి, మనోధైర్యం అందించారు.

# బిఎల్‌ఓలు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని బిఎల్‌ఓలు పారదర్శకంగా విధులు నిర్వహించాలని చందుర్తి ఎంపిడిఓ రవీందర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతలు అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బిఎల్‌ఓలకు పోల్ చిట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్‌ఓలు ఇంటింటా తిరుగుతూ ప్రతి ఓటర్‌కు పోల్ చిట్టీ అందే విధంగా చూడాలని అన్నారు. కుటుంబానికి సంబంధించిన పోల్ చిట్టీలు ఇంటి యాజమానికి అందజేసి సంతకాలు తీసుకోవాలని అన్నారు. బిఎల్‌ఓలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఓటర్ అవగాహన పుస్తకాలను కూడా ఇంటింటికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య, ఆర్ఐ రవి, ఎన్నికల సిబ్బంది, అన్ని గ్రామాల బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన మర్రిగడ్డ సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి ఇదే గ్రామానికి చెందిన గుర్రం మధు తలకు సంబంధించ శస్త్ర చికిత్స అవసరం ఉండగా, రక్తం తక్కువ ఉండటంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ జలపతి, మాజీ ఉప సర్పంచ్ బొడిగే అనిల్ మంగళవారం ప్రతిమ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సర్పంచ్ జలపతి, అనిల్‌ను గ్రామస్తులు అభినం దించారు.

# కృష్ణవేణి లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు 135వ జన్మదిన వేడుకలు రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్ మరియు బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో పిల్లల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రదానోపాద్యాలు బర్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తరువాత నెహ్రు జీవిత చరిత్ర గురించి చిన్నారులకు పాటల ద్వార వినిపించారు. ప్రీ ప్రైమరీ పిల్లలు వివిధ వేశాదారణలోఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి. ఈ వేడుకలలో బాగంగా విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం, పాటల పోటీలు, ఫాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించి అనంతరం ఉపాద్యాయుని, ఉపాద్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డేరెక్టర్స్ శ్రీధర్‌బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాద్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

# చంద్రకళ ఆశయాలను సాధిదాం

*ఇల్లందు, అర్బన్, నవంబర14, ప్రబాతవార్త:*

ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమాలు చేసిన గోగ్గెల చంద్రక్క ఆశయ సాధన కోసం నేటితరం నాయకులు పనిచేయాల్సి అవసరం ఉందని ఎన్డీ రాష్ట్ర కమిటి సభ్యుడు అవునూరి మధు, రాష్ట్ర సహాయా కార్యదర్శి సాధినేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం అమె మొదటి వర్ధంతి సందర్భంగ రోంపేడు పంచాయతీ, నాయకులుగూడెం గ్రామంలో చంద్రక్క స్మారక స్థూపాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగ వారు మట్లాడుతూ, చంద్రక్క రోంపేడు పంచాయతీ ప్రజల సమస్యల పరిష్కరం, విషయంలో, రైతు కూలీల రేట్ల విషయంలో రాజీలేని పోరాటం చేసిందన్నారు. ఇలాంటినాయకత్వాన్ని నేడు తయారు చేసుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తోడేటి నాగేశ్వరరావు, సూర్నపాక నాగేశ్వరరావు, సూర్నపాకనాగేశ్వరరావు, విశ్వనాథ్, సతీష్, ఇల్లందు అసెంబ్లికి పోటీ చేస్తున్న ఎన్డీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ, సర్పంచ్ శంకర్ పాల్గొన్నారు.



# వేషాధారణలతో అలరించిన చిన్నారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గంగానగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ వేషాధారణలతో అలరించారు. నెహ్రు, అంబేద్కర్, డాక్టర్ రాధాకృష్ణ, అబ్దుల్ కలాం, అబ్దుల్ కలాం ఆజాద్ వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎంఎ నిఖిత్ ఫాతిమా, పాఠశాల చైర్మన్ సద్దాం హుస్సేన్, కమిటీ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ వాణి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషాధారణలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యోగా, చిత్ర లేఖనం పోటీలను చేపట్టారు. చిన్నారులు భద్రకాళి, శివుడు, లక్ష్మి, పార్వతీ, సరస్వతీ, ఝాన్సీ లక్ష్మిబాయి, చాచా నెహ్రు, పండ్ల చెట్లు, డాక్టర్ వంటి వివిధ వేషాధారణలతో అలరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రేమ్‌కుమార్ హాజరై చాచా నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. క్యాక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పోషకులు తదితరులున్నారు.

# స్పందన పాఠశాలలో బాలోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన పాఠశాలలో చాచా నెహ్రు జయంతిని పురస్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహించే బాలోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజులో భాగంగా ప్రిన్సిపాల్ రవీందర్ రావు మంగళవారం నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం చిత్రలేఖనం, కవితా రచన, వేషాదారణ జరుగగా, మధ్యాహ్నం నాటికలు, జానపద నృత్యాలు, సోలో కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బుధవారం జరిగే బహుమతి ప్రదానోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ రవీందర్ రావు తెలిపారు. కార్యక్రమంలో సుహాసినీ, మాధవి, వనిత, అమల, సుధారాణి, సునీత, పద్మ, సురజా తదితరులున్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**- ఎల్లారెడ్డిపేట సీఐ కె శశిధర్‌రెడ్డి**

**- పలు గ్రామాల్లో పోలీసులు కవాతు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ కె శశిధర్‌రెడ్డి కోరారు. మంగళవారం గంభీరావుపేట కేంద్రంతో పాటు మండల పరిధిలోని సముద్రలింగాపురం, మల్లారెడ్డిపేట, నర్మాల గ్రామాలలో కేంద్ర పోలీస్ బలగాలతో కవాతు నిర్వాంచారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వివాహాలకు తావులేకుండా ప్రశాంతంగా పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైన వ్యవహరించినపక్షంలో తట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం

**- నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం**

**- రాజకీయ ఆరోపణలే కుట్రలు లేవు**

**- సెస్ చైర్మన్ చిక్కాల రామరావు**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త ః



సెస్ సంస్థలో జరిగిన అగ్ని ప్రమాదం సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామరావు వెల్లడించారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ రోజున అగ్నిప్రమాదం జరగడంపై బాదపడుతున్నామని తెలిపారు. టపాసులు కాల్చేసమయంలో అగ్ని ప్రమాదం జరిగిందని అనుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రమాదంలో కాలిపోయిన రికార్డులన్ని హర్డ్‌డిస్క్‌లో ఉన్నాయని దీనిని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సెస్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఎలాంటి కుట్రలు లేవని స్పష్టం చేశారు. తాను అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని తాము అవినీతికి పాల్పడితే తనతో పాటు పాలకవర్గ సభ్యులను ప్రజలు ఓట్లు వేసి ఎందుకు గెలిపిస్తారని ప్రశ్నించారు. తనపై ఆరోపణలకు ఎలాంటి విచారణకైనా సిద్దంగా ఉన్నానని తెలిపారు. ల్యాండ్, స్యాండ్ మాపియా అంటు విమర్శలు చేస్తున్నారని తాను ఒక గుంట భూమి ఎక్కడైనా ఆక్రమించినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు. అగ్ని ప్రమాద సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారని నివేదిక వచ్చిన తరువాత ఎవరిదైనా ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సెస్ ఎండి సూర్యచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధుమేహ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మధుమేహ దినోత్సవం గంబీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతనవ జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు బిక్షమయ్య సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మధుమేహ వ్యాధిపై కలిగి ఉండి, ఇలాంటి మహమ్మారి రాకుండాపాటించాల్సిన ఆహార మరియు వ్యాయామ విషయాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఇక్యూఏసీ కో-ఆర్డినేటర్ శ్రీవల్లి, ఆధ్యాపకులు ఆదివిష్ణు, శ్రావణ్‌కుమార్, అంజనేయులు, వాణి, ధర్మపురి, మనోహార్, కృష్ణ ప్రసాద్, విజయ్, ఉమారాణి, శైలజలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బాలల దినోత్సవం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులే ఉపాధ్యాయులై తరగతి గదులు భోదించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారాం విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలురే రేపటి నవ భారత నిర్మాతలన్నారు. వారి బంగారు భవిష్యత్తుకై అంతా కలిసి పనిచేయాలని కోరారు. వివిధ కార్యక్రమాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో అంగన్‌వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త






పట్టణంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లిటిల్ జీనియస్, సాయి జీనియస్, కేరళ హైస్కూల్, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లలో బాలల దినోత్సవ వేడుకలు ఘననంగా నిర్వహించారు. ముందుగా జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చి అమూల్యవరమేనన్నారు. అభం శుభం తెలియని ఆ పసి మనుషులు, పువ్వుతోటలో అప్పుడే పరమళించిన పువ్వులుగా పరిగణిస్తారన్నారు. పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవడాన్ని ప్రోత్సహించేందుకు గానూ ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభ నవంబర్ 14న బాలల దినోత్సవానికి రూపకల్పం చేసింది. ప్రపంచమంతటా పిల్లల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు కోసం పలు చర్యలు చేపట్టడమే బాలల దినోత్సవ లక్ష్యమన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార క్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార క్రమాల్లో పీఆర్భీయం కళాశాల ప్రిన్సిపాల్ పోతని ప్రవీణ్‌కుమార్, పాఠశాలల నిర్వాహకులు బండి మహదేవ్, రాధాకృష్ణ, వినోద, చౌకి రమేష్, ఎంఏ.బారీ, సెలీనాబారీ, తుమ్మనపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జేకే 5 ఓసీని సందర్శించిన డైరెక్టర్

*ఇల్లందు,అర్బన్,నవంబర14, ప్రబాతవార్త:*

ఇల్లందు ఏరియా జేకే ఓసీ ప్రాంతాన్ని ఇ అండ్ ఎం డైరెక్టర్ డి.సత్యనారయణరావు మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగ నూతనంగఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగ అయన మాట్లాడుతు,సహజ వనరులు వినియోగంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు.ఈ ప్లాంట్ ఏర్పాటు జరిగితే ఇల్లందు ఏరియాకు పూర్వవైభవం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికజీఎం జాన్ ఆనంద్,రవి,జానకిరామ్,కూమార్,రాజు,బొల్లం వెంకటేశ్వర్లు అంజిరెడ్డి,నాగేశ్వరరావు,శివకుమార్,శ్రీనివవాస్,వీరానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా బాల దినోత్సవం

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త ః

భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రు జన్మదినం పరిష్కరించుకొని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం పాఠశాలల ప్రిన్సిపల్ రాజిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్థినిలు ఒకరోజు ఉపాధ్యాయులుగా తరగతులను బోధించారు. అనంతరం పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల నృత్యలు అలరించాయి.అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారికి సరైన విద్యను అందించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.






## మృతుని కుటుంబానికి పరామర్శ

*మరిపెడ, నవంబర్14, ప్రభాతవార్త*

మండలంలోని ఉల్లేపల్లి గ్రామానికి చెందిన గుడిసె వెంకటయ్య(85) గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్, వీరమల్లు, సేవ్య, మోరా చిన్నవెంకన్న, వీరన్న, వెంకటమల్లు, విజయ్, గోపాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శనలు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:*
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30న జరుగు పోలింగ్‌లో ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. పోలింగ్‌శాతం పెంచేందుకు పలు గ్రామాల్లో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ˘త ఎన్నికల్లో 70శాతం కంటే తక్కువగా ఓటింగ్ నమోదు అయిన నందిపాడు, వడ్డెరంగాపురం, దురదపాడు, వినాయకపురంలలో మంగళవారం ఈ ప్రదర్శనలు నిర్వహించారు. ఎంసిసి నోడల్ అదికారి, ఎంపిడిఓ శ్రీనివాసరావు పర్యవేక్షణలో కళాబృందం నాయకుడు పాగి వెంకన్న నేతృత్వంలో ఓటర్లకు ఓటు ప్రాధాన్యత, ఓటు ఎలా వేయాలి అనే విషయాలపై అవగాహన కల్పించిప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఎపిఎం వెంకటేశ్వరెడ్డి, సిసిలు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూజయంతి

*మధిర,నవంబర్14ప్రభాతవార్త*



మాజీప్రధాని స్వర్గీయ జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురష్కరించుకుని కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో మంగళవారం కేశవ్ భవన్‌లో వేడులకను నిర్వహించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ ఆధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నెహ్రూచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కర్నాటిరామారావు, బొమ్మకంటిహరిబాబు, గద్దలలాలయ్య, దారాబాలరాజు, బోడేపూడిరవి, అద్ద ంకిరవి, తలుపులవెంకటేశ్వర్లు, అంకమరావు, ఉద్దండు తదితరులున్నారు.

## భరత్' విద్యాసంస్థల్లో నెహ్రూ జయంతి వేడుకలు



*మధిర,నవంబర్14ప్రభాతవార్త*
పట్టణంలోని భరత్ విద్యాసంస్థల్లో మంగళవారం మాజీ ప్రధాని దివంగత జవహార్‌లాల్‌నెహ్రూ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ శీలంవెంకటరెడ్డి, కరస్పాండెంట్ శీలంవిద్యాలతలు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాలులర్పించారు. దేశానికి తొలిప్రధానిగా ఉన్న ఆయన నవభారత నిర్మాణంలో కీలకపాత్రపోషించారన్నారు. నెహ్రూకు పిల్లలంటే అమితమైన ఇష్టమని ఆకారణంతోనే ఆయనను చాచా నెహ్రూగా పిలిచేవారన్నారు. ఆయన పుట్టిరోజును పురష్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్న దన్నారు. పాఠశాలలో విద్యార్ధులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వర రావు,, కటికల రవీందర్‌రెడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి పంపిణి

*తల్లాడ, ప్రభాతవార్త*



తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తల్లాడ పిఎస్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్ధులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు వితరణ చేశారు. శీలం శ్రీనివాసరెడ్డి మనుమళ్ళ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ కర్నాటి లక్ష్మారెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, కటికి వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*
ఓటర్లు నిర్భయంగా మ ఓటు హక్కు వినియోగించుకోవాలని కల్లూరు ఏసిపి రామాంజ నేయులు అన్నారు. ఏసిపి రామా నుజం ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపురం, కప్పలబంధం, వెస్ట్ లోకారం తదితర గ్రామాలలో 35 మంది సభ్యులు సీఆర్పీఎఫ్ ఫోర్స్‌తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ హనూక్, సిఆర్‌పిఎఫ్ కమాండర్ రాజు, కల్లూరు ఎస్సై పి. రఘు, సిఆర్‌పిఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం



*దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:*
అంకంపాలెం గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలో స్వయం పాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయుల అవతారమెత్తి తమ తరగతి గదిలో సహ విద్యార్థులకు పాఠాలు బోధించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులుగా ఒకరోజు పనిచేసి అలరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు, వార్డెన్ రమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రమణ, శ్యామల, వెంకటరమణ, రామకృష్ణ, వీరభద్రం, కృష్ణప్రసాద్, అనూష, నాగేంద్రమ్మ, రత్న, శ్రీను, రవి, సురేష్, దేవి, రజని, సరస్వతి, సత్యవతి, రమేష్, శంకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో భవ్యశ్రీ ప్రతిభ

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 13 చెస్ పోటీల్లో పట్టణానికి చెందిన విద్యార్థిని ప్రతిభ కనబర్చింది. ఎ కేశిబోయిన భవ్యశ్రీ లక్ష్మి సాయిస్ఫూర్తి డిఎవి స్కూల్‌లో చదువుతుండగా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో 500ల మంది విద్యార్థులు హాజరు కాగా భవ్యశ్రీ 51వ స్థానంలో నిలిచింది. స్టేట్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఎస్ ప్రసాద్ చేతుల మీదుగా భవ్యశ్రీ మెడల్, సర్టిఫికెట్‌లను అందుకుంది. విద్యార్థినికి పురస్కారం రావడం పట్ల సాయిస్ఫూర్తి చైర్మన్, ఎంపి బండి పార్ధసారధి, వివిఎన్‌కె శేషాద్రి, దాసరి ప్రభాకర్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ తణుకు శేషసాయి తదితరులు అబినందనలు తెలిపారు.

## ప్రారంభమైన కార్తీక మాస పూజలు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా కార్తీక మాస తొలిరోజు పూజా కార్యక్రమాలను భక్తులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్తీకంలో తెల్లవారుజామునే లేచి తలస్నానం చేసి శుభ్రమైన దుస్తులు ధరించి, తులసి కోట ముందు భగవన్నామ సంకీర్తన చేస్తూ దూప, దీప, నైవేద్యాలు సమర్పించడం పలువురు భక్తులు నియన నిష్టలతో నిర్వహిస్తుంటారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, శిరిడిసాయిబాబ ఆలయం, దాసాంజనేయ స్వామి దేవాలయం, బస్టాండ్ సెంటర్‌లోని శ్రీ లక్ష్మిగణపతి దేవాలయంలో తెల్లవారుజామునుండే భక్తుల రద్దీ నెలకొంది. పలువురు భక్తులు దేవాలయాల్లో దీపారాధనలు చేసి ప్రత్యేక పూజలు చేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్

*దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట ఎన్నికల అబ్జర్వర్ ఎస్ గణేష్ ఐఎస్ మంగళవారం మండలంలో పర్యటిం చారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలను అబ్జర్వర్ ఎస్ గణేష్ ఐఎస్ పరిశీలించారు. కేంద్రాల వద్ద ఓటుహక్కు వినియోగించుకునే ఓటర్లకు ఎటువంటి మౌలిక వసతులు కల్పించారు అనే దానిని పరిశీలించి పలు సూచనలు చేశారు. కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వసతుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహిద్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, అశ్వారావుపేట సిఐ కరుణాకర్, దమ్మపేట ఎస్ఐ రవికుమార్, ఎంపిడిఓ నాగేశ్వరావు, సెక్టార్ అధికారులు, ఎన్నికల సూపర్‌వైజర్‌లు, బూత్ లెవల్ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

*దమ్మపేట ఏజెన్సీ, నవంబర్ 14, ప్రభాతవార్త:*
మండలంలోని స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయుల వేషదారణలో పాఠాలు బోధించి అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం, రామకృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

*కారేపల్లి, ప్రభాతవార్త :*



సింగరేణి మండలం ప్రాథమిక పాఠశాల పోలంపల్లిలో మంగళవారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులచే స్వయం పాలన దినోత్సవం ఏర్పాటు చేసి తరగతులు నిర్వహించారు. విద్యార్థులచే ఆటపాటలతో బాలలదినోత్సవ వేడుకలు ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరునాయక్, సహ ఉపాధ్యాయులు సుందర్ అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మీ, ఆయా శ్రీలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో కార్తీకమాస పూజలు

*కారేపల్లి, ప్రభాతవార్త :*



కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు శివాలయాల్లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రైల్వే స్టేషన్ రోడ్‌లోని శివాలయంలో పూజారి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆకాశ దీపాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం తెల్లవారు జాము నుంచి ఆలయంలో శివలిం గానికి అభిషేకాలు నిర్వహించి భక్తుల నామాలతో పూజలు నిర్వహించారు. ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోటమైసమ్మ ఆలయం, గేటు కారేపల్లి లోని రామలింగేశ్వరస్వామిఆలయం, కారేపల్లిలోని పెద్దమ్మతల్లి ఆలయాలలో కొలువై ఉన్న శివలింగాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆశ్రమపాఠశాలల్లో బాలలదినోత్సవం



*దమ్మపేట రూరల్,నవంబర్ 14 ప్రభాతవార్త :*
మండలంలోని అంకంపాలెం, దుర్గం గొల్లగూడెం, చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవ సంబరాలను నిర్వహించారు. ప్రతి పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవం జరిపి విద్యార్దులను ఉపాధ్యాయులుగా పాఠ్యాంశాలు భోదించేలా పోటీలు నిర్వహించారు. విద్యార్దులు తమ తోటి విద్యార్దులకు ఉపాధ్యాయ వేషాధారణతో పాఠ్యాంశాలు భోదించి పలువురి ఉపాధ్యాయులనుండి ప్రశంసలు పొందారు. కంప్యూటర్ విద్యపట్ల ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు పిఎన్‌జి శిక్షా అసోసియేట్ భావన , ప్రధాన ఉపాధ్యాయు రాలు భద్రమ్మ, ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి డిజిటల్ ప్యాడ్‌లు, బ్యాడ్జ లు మరియు సర్టిపికెట్స్ అందించారు. అంకంపాలెం ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వయం పాలనా దినోత్సవంలో ప్రతిభ కనబరచిన విద్యార్దులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. గొల్లగూ డెం ప్రధాన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, వార్డెన్ నాగమణిలు ఆటపాటలలో ప్రతిభకనబరిచిన విద్యార్దులకు బహుమతులు అందించారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :*
మండల పరిషత్ సర్వసభ్య సమావేశంను మంగళవారం ఏర్పాటు చేశారు. శాసన సభ ఎన్నికలు ఈ నెల 30న జరుగుతున్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం సమావేశంను వాయిదా వేయడం జరిగిందని ఎంపీపీ బానోత్ సునీత రాందాస్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రు నాయక్, ఏపూరి హేమమాలిని, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ ఎం. చిరంజీవి, ట్రాన్స్‌కో ఏఈ ఎన్. శ్రీనివాసులు, డాక్టర్ నెల్లూరి చందన, పిఆర్ ఏఈ పి. వాసు, ఎపిఎం కట్టా సురేందర్‌బాబు, సిబ్బంది మైలవరపు సాంబశివరావు, రాజు, ఐల వెంకట సత్యనారా యణచారి, సిహెచ్‌వో సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ఉపసంహరించుకున్న అభ్యర్థి

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ స్థానానికి యుగ తులసి పార్టీ తరపున తాటి నవీన్ నామినేషన్ వేశారు. అయితే మంగళవారం ఆయన స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్ఓ పి రాంబాబు సమక్షంలో తన నామినేషన్‌ను ఉప సంహరించుకున్నారు. దీంతో అశ్వారావుపేట అసెంబ్లీ స్థానానికి 22 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు.

# దేశ భవిష్యత్తు పిల్లలే.. నేటి బాలలే రేపటి పౌరులు

## - కలెక్టరేట్‌లో బాలల దినోత్సవం

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

దేశ భవిష్యత్తు పిల్లలే అని, నేటి బాలలే రేపటి పౌరులని వారి ఉన్నతికి తల్లిదండ్రులు, గురువులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ ఒడే పిల్లలకే ప్రథమ బడి అని, తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, విద్యాబుద్ధులు నేరినపంచాలని, నేటితరం బాగా చదువుకుంటే ఉన్నత ఉద్యోగం సాధించి భవిష్యత్తులో తల



ఎత్తుకొని తిరిగే ఉద్యోగం సాధిస్తారని అన్నారు. చదువుతో సమానత్వం సాధించవచ్చని, ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను సన్మానించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి విజేత, డీపీఆర్‌వో శ్రీనివాస్, డీఐవో సులోచన, డీఈవో వెంకటేశ్వరచారీ, బాలల హక్కుల సంఘం చైర్మన్ పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*




జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆలను ఎన్నికల సాధారణ పరిశీలకులు కమల్‌కిషోర్, హరికిషోర్, గణేష్‌లు మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలు నిర్వహణకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. పరిశీలకులు పోలింగ్ కేంద్రాల్లో చేస్తున్న ఏర్పాట్లను గత కొన్ని రోజుల నుంచి పరిశీలిస్తున్నామని సంతృప్తి వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఉన్నాయని, వాటిలో పినపాక, భద్రాచలంకు హరి కిషోర్, కొత్తగూడెంకు కమల్ కిషోర్, అశ్వారావుపేట, భద్రాచలంకు గణేష్‌లను ఎన్నికల సంఘం నియమించారని అనానరు. నామినేషన్లు ఉపసంహరణకు రేపే తుది గడువు ఉన్నందున రిటర్నింగ్ అధికారులు నామినేషన్ దాఖలు చేసినటువంటి అభ్యర్థుల నుంచి డిక్లరేషన్ ఫారం తీసుకొని తెలుగు అక్షరమాల ప్రాతిపదికన బానయలెట్ పేపర్ లిస్టు తయారు చేస్తూ స్వతంత్ర అభ్యర్థులకు సింబల్ కేటాయింపు చేయాలన్నారు. ఈ సమావేశంలో పినపాక రిటర్నింగ్ అధికారి ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*

విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బంగారు బాటలు వేయాలని శ్రీ చైతన్య పాఠశాలల ఎజిఎం మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీ చైతన్య పాఠశాల టాలెంట్ డిఎస్ కోదాడ నందు బాలల దినోత్సవం సందర్భంగా జరిగిన స్వపరిపాలన దినోత్సవంను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉన్నతమైన పాత్ర ఉపాధ్యాయులదేనని, అటువంటి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రలను కూడా పోషించి విద్యార్థులు సన్మార్గంలో తీర్చి దిద్దే బాధ్యతను తలకెత్తుకోవాలని వారు తెలిపారు. ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకుగాను ప్రశంసా పత్రం, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాలల ఆర్.ఏ.దండా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బండారు శేషు బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*మునగాల, ప్రభాతవార్త :*

మండలం కేంద్రంలోని న్యూ ప్రజ్ఞ హై స్కూల్ నందు పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ వేష ధారణ ధరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు.

# సాయిగాయత్రి విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం

*మునగాల, ప్రభాతవార్త :*

పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా మునగాలలోని సాయి గాయిత్రి విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులే ఉపాధ్యాయులై చక్కగా పిల్లలకు విద్యాభోధన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో 5,6,7వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గాను మండల విద్యాధికారి గాను, జిల్లా విద్యాధికారి గాను, జిల్లా పరిషత్ చైర్మన్ గాను విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపారు. అనంతరం నేటి స్వపరిపాలనా దినోత్సవంలో వారి అనుభవాలను తెలియజేస్త తమకే అవకాశం కలగజేసిన పాటశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, ఏవో ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# న్యూప్రజ్ఞా హై స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*మునగాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హై స్కూల్‌లో బాలల దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలల మంగళవారం స్వాపరిపాలన దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణ మూర్తి మాట్లా డుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరము ఉపాధ్యా యులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతంగా నిర్వహించి నప్పుడే విద్యార్థులు ఉన్న స్థానం నుండి ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారుల పాత్రలను విద్యార్థులు పోషించి చక్కని ప్రతిభను కనబరిచారు. కలెక్టర్‌గా ఎం.సందీప్, డీఈఓగా చరణ్ తేజ్, ఎంఈఓగా సనా, పాఠశాల కరస్పాండెంట్‌గా కునాల్ సింగ్, హెడ్మాస్టర్‌గా యశస్విని తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణలో

## మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో ముఖ్యం

## కేంద్ర ఎన్నికల పరిశీలకులు

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ*

స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో ముఖ్యమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో మైక్రో ఆబ్జర్వర్లకు శిక్షణ కల్పించారు. ఆబర్వర్‌లు ఎన్నికల విధుల్లో కీలక పాత్ర వహిస్తారని, పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే రిటర్నింగ్ అధికారుల, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తేవాలన్నారు.పోలింగ్ ముందు మాక్ పోల్, ఒటింగ్ గది, పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించాలని సూచించారు.అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు.అదేవిధంగా ఓటర్లు వరుస క్రమంలో వెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేలా మైక్రో అబ్జర్వర్ లు విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి వారికి ఇచ్చిన ఫార్మాట్ లో అబ్జర్వర్లకు నివేదిక సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధానాన్ని, ఈవీఎం వీవీప్యాట్‌లను ఉపయోగించే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్,అర్. కన్నన్,కె. బాలసుబ్రమణ్యం, అధికారులు పాల్గొన్నారు.



# నేడు నామినేషన్లు ఉప సంహారణ, తుది జాబితా ప్రకటన: కలెక్టర్



*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

నామినేషన్లు ఉప సంహరణ, అభ్యర్థుల తుది జాబితాను బుధవారం ప్రకటించనున్నట్లు, రిటర్నింగ్ అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఐడీవోసీలో అధికారులతో సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, పోలింగ్ స్లిప్పులు పంపిణీ తదితర వాటిపై వివరించారు. ఈ నెల 16 నుంచి ఓటరు స్లిప్పులు పంపిణీ కార్యక్రమం జరగనుందని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతీ ఓటరుకు పోలింగ్ స్లిప్పులు అందజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతీక్‌జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

# పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులు రిమాండ్

*అన్నపురెడ్డిపల్లి, నవంబరు 14, ప్రభాతవార్త*

పోలీస్ కానిస్టేబుల్స్ పై దురుసుగా ప్రవర్తించిన కొందరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. స్థానిక ఎస్సై షాహిన తెలియజేసిన వివరాల ప్రకారం గత నెల 25 తేదీన అర్ధరాత్రి సమయంలో గ్రామ శివారులోని శివాలయం వద్ద మద్యం సేవించి గొడవ పడుతున్నారని 100 సమాచారం రాగా సంఘటనా స్థలానికి వెళ్ళిన ఇద్దరు కానిస్టేబుల్స్ పై 9 మంది యువకులు మద్యం సేవించి దురుసుగా ప్రవర్తించి, ఒకరిని గాయ పరిచారని, సదరు కానిస్టేబుల్ పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి, విచారణ జరిపిన తరువాత వారిని ఈ రోజు అరెస్టు చేయటం జరిగిందని, అరెస్టు చేసిన వారిని కోర్టులో రిమాండ్ చేయగా కోర్టు వారు జ్యుడీషియల్ కస్టడీకి పంపారని తెలియజేశారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని 33 కెవి నక్కలపల్లి, నెమ్మాని, అక్కెనపల్లి ఫీడర్‌లో చెట్టు కొమ్మలు తొలగించడం కొరకు నెమ్మాని, నక్కలపల్లి, అక్కెనపల్లి, అమ్మన బోలు సబ్‌స్టేషన్‌లకు సంబంధించిన గ్రామాలకు విద్యుత్ సరఫరాలో నేడు ఉదయం 7 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని కావున ఆయా గ్రామాల వారు సహకరించాలని విద్యుత్ శాఖ మండల సహాయ ఇంజనీరు కే.చంద్రశుఖర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడాకారుల ఎంపిక

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త



అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు ఎంపికలో భాగంగా హైద్రాబాదు వేదికగా ఎల్బీనగర్ స్టేడియంలో బాక్సింగ్, కులీ కుతుబ్ షా స్టేడియంలో జూడో మరియు కుస్తీ పోటీల్లో ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారుల ఎంపిక చేపట్టారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రవి ఎంపికలను ప్రారంభించారు.బాక్సింగ్ కు సంబంధించి మొత్తం 13 కేటగిరీల్లో 13 మంది పురుషులు, 12 మంది మహిళలను , రెస్లింగ్/కుస్తీలో మొత్తం 10 కేటగిరీల్లో 25 మంది క్రీడాకారిణులు, జూడోలో కేవలం పురుషులు మాత్రమే ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ మూడు క్రీడాంశాలలో ఎంపికైన విద్యార్థులు తదుపరి సౌత్ వెస్ట్ జోన్ లోని ఆయా విశ్వవిద్యాలయాల వేదికగా జరిగే పోటీల్లో ఎంజియు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా॥ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు డా॥మురళి,డా॥శ్రీనివాస్ రెడ్డి ఇతర కళాశాలల పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కేరాఫ్‌గా పాల్వాయి నుండి నాంపల్లికి వెళ్ళే రోడ్డు

గుర్రంపోడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:



ప్రతి రోజు నాంపల్లినుండి పాల్వాయికి పదుల సంఖ్యలో వాహనాలు ప్రతి రోజు ఈరోడ్డు మీద వస్తూపోతూ ఉంటాయి. రోడ్డుకు మూలమలుపులు ఎక్కువగా ఉండడం మరియు రోడ్డు ఇరువైపులా గానుగ చెట్లు పెద్దగా అయి రోడ్డు మొత్తం మూసుకుపోయింది. మరి విపరీతంగా శాఖాజపురం ఎక్స్ రోడ్డు నుండి పాల్వాయి గ్రామ వకు రోడ్డు చెట్టు కొమ్మలు మూసుకుపోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాన్ని గమనించకపోవడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం కారు బైకు ఢీ కొట్టుకోవడం వల్ల వాహనదారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాబట్టి ఈదారి గుండా వెళ్ళే పలు వాహనాల వాళ్ళు భయం భయంగా వెళ్ళవలసి వస్తుంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పరిధి ఉన్న పొలిమెర వరకు ఆ గ్రామ సర్పంచ్ రోడ్డు వెంబడి మూసుకుపోయిన కొమ్మలను సిబ్బంది ద్వారా తొలగించాలని వాహనదారుడు వేడుకుంటున్నారు.

## కార్తీక మాసం ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

హరునికి అత్యంత ప్రీతి కరమైన కార్తీక మాసం ప్రారంభమయిన నేపధ్యంలో నార్కట్‌పల్లి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి మరియు అయ్యప్ప మాలాధరులు ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమశివుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆయన కోరుకున్నారు.



# ప్రారంభమయిన కార్తీక మాసోత్సవాలు

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

పరమపావనమైన కార్తీక మాసోత్సవాలు మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.మంగళవారం కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో ప్రారంభమయిన ఉత్సవాలలో భాగంగా తెల్లవారుఝామునే స్వామి వారికి పంచా మృతాభిషకములకు అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని నిర్వహించారు. అభిషేకములు, అలంకరణల అద్భుతం మహిళలు స్వామి వారి పరిపరి విధాలుగా ఒలుచుకుంటూ పారవశ్యంతో స్వామి వారిని స్తుతిస్తూ భజనలు, భక్తి పాటలు ఆలపించారు.ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.కార్తీక మాసంలో స్వామి వారిని ప్రాత: ప్రదోష కాలంలో కొలుచుకుని కార్తీక దీపారాధన చేసి కొలిచిన వారి కోరికలు తప్పక తీరుస్తారు అని ఆలయ ప్రధానార్చకులు అన్నారు.



భక్తులు అధిక సంఖ్యలో పూజాకార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఆలయంలో ప్రతి సోమవారం పంచామృతాభిషేకములు నిర్వహిస్తామని కార్తీక మాసంలో ప్రతి రోజు అభిషేకములు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## కార్తీకమాసోత్సవాలలో భాగంగా ప్రతీరోజు అభిషేకములు

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త



పరమేశ్వరుని అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసోత్సవాలను అన్ని దేవాలయాలలో కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం లోని ఈ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కార్తీక శోభ ప్రారంభమయింది. ఉత్సవాలలో భాగంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలం కరించారు. కార్తీక మసోత్స వాలలో భాగం గా మంగళ వారం సాయంత్రం ఆకాశదీపం కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ నెల 14 నుండి డిసెంబర్ 12 అమావాస్య వరకు దేవాలయంలో ప్రతిరోజు ప్రదోష సమయం అనగా సాయంత్రం 6 ఉండి 7 గంటల వరకు కాశినాథుని భక్తులచే స్వయంగా స్వామి వారికి పంచా మృతాభిషేకములు నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 20న జరిగే ఈపిఎస్ 95 పెన్షనర్ల సమావేశాన్ని విజయవంతం చేయండి

వర్కింగ్ ప్రసిడెంట్ నార్ల రామదాసు

నాగార్జునసాగర్, నవంబర్ 14, ప్రభాతవార్త:టి

హైద్రాబాదులో నవంబర్ 20న జరిగే అఖిలభారత ఎంప్లాయిస్ పెన్షన్ పోరాట కమిటీ నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ కమిటి రాష్ట్ర అధ్యక్షులు నార్ల రామదాసు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన్షనరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్క పెన్షనర్‌కు రూ. 7500లు డిఎను చెల్లించాలన్నారు. నేటి కాలంలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసిన ఉద్యోగులు చాలి చాలని పెన్షన్‌లతో ఇబ్బందులు పడుతున్నారు. వీరందరి పక్షాన మా కమిటి పోరాడుతుందని అన్నారు. నాగార్జునసాగర్‌లో నిర్వహించిన పెన్షనర్ల సమావేశాన్ని విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సామా రామ్‌రెడ్డి, రమాకాంత్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి దంతాల సంరక్షణ...

నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త




కామినేని దంతవైద్యశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14 వ తేదీన డిపార్ట్మెంట్ ఆఫ్ పిడియాట్రిక్ మరియు ప్రివెంటివ్ డెంటిస్ట్రీ విభాగం వారు చిన్న పిల్లల పంటి సంరక్షణార్థం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనకై నాటక ప్రదర్శన జరిపారు. పేషంట్స్ కి "జీరో క్యావిటీస్ " మరియు " బెస్ట్ స్మైల్" అవార్డులు బహుకరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా॥పి.మహేశ్, డిపార్ట్మెంట్ హెచ్ఓడి డా॥రాజేంద్ర రెడ్డి, ప్రొఫెసర్ డా॥ ఎమ్ కిరణ్మయి, అసిస్టెంట్ ప్రొ డా॥డి.లలితేవి మరియు పిజి, యుజి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు

నాగార్జునసాగర్, నవంబర్14, ప్రభాతవార్త:



హైలాన్ కాలనీలోని మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్ సుభాని దర్గా నిర్వాహకులు భాషా మాట్లాడుతూ డ్యాం సమయంలో ఈ మహబూబ్ సుభాని దర్గాను ఏర్పాటు చేయడం జరిగిందని ఆనాటి నుండి ఈదర్గా వద్ద ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనకు నిర్వహించామని తెలిపారు. రఫీ యూసఫ్ తదితరులు ఉన్నారు.

## పిట్టలగూడెం మైనార్టీ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**గుర్రంపోడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:** పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూఖ్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, శ్రీనివాస్, విజయ్, సైదులు, పిఈటి జావిద్ తదితరులు పాల్గొన్నారు.



# రిఫైనరీ ప్రస్తుతానికి సిద్దిపేటలోనే

**ముడిసరుకు అందుబాటులోకి వచ్చినప్పుడే**

**ఉమ్మడి ఖమ్మం ఎఫ్ఎఫ్‌బిని ముట్టుకోము**

**డిమాండ్ మేరకు అశ్వారావుపేటకు మలి అవకాశం**

**రెచ్చగొట్టే బ్యాచ్ మాటలు నమ్మవద్దు**

**ప్రభాతవార్తతో ఆయిల్‌ఫెడ్ చైర్మెన్**



**అశ్వారావుపేట/సత్తుపల్లి : ప్రభాతవార్త**

పామాయిల్ తోటలు విరివిగా అందుబాటులోకి వచ్చి., చాలినంత క్రూడ్ పామాయిల్ చేతికి అందిన నాడుమాత్రమే సిద్దిపేటలో "ఎడిబులాయిల్ రిఫైనరీ" పెట్టడం జరుగుతుందని టిఎస్ ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల.రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎఫ్ఎఫ్‌బి ని తరలించి.,స్థానిక నిరుద్యోగుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ ఎక్కడో మరోచోట రిఫైనరీ పెడుతున్నారంటూ కొద్దిరోజులుగా సాగుతున్న రగడకు ఆయన తెర దించారు. ప్రభాతవార్త ప్రతినిధులతో మాట్లాడుతూ ఒక స్పష్టతనిచ్చారు. ప్రస్తుతం సిద్దిపేటలో పూర్తిస్థాయిలో పామాయిల్ దిగుబడులు (తోటల్లో) రాలేదని, అవన్నీ లేత తోటలు కావడం మూలంగా ఫలసాయం అందడానికి బహుశా మరో రెండేళ్ళకాలం పట్టవచ్చని, ఆ ఎరైవల్స్ వచ్చీ..,గానుగ మొదలై.., సిపిఓ ని సమీకరించగలిగిన నాడే సిద్దిపేటలో "నూనెశుద్ధి కర్మాగారం" పెట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతానికి సిపిఓ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణంమీదనే తాము దృష్టిపెట్టామన్నారు రెడ్డి. అశ్వారావుపేట-అప్పారావుపేట ఫ్యాక్టరీల పరిధిలోని క్రూడాయిల్‌ని తరలించుకుపోతామంటూ సాగుతున్న ప్రచారం కేవలం అవగాహనారాహిత్యమని కొట్టిపారేశారు. కొన్ని శక్తులు కావాలనే ఇలాంటి ప్రచారాన్ని భుజానికెత్తుకుని రైతులను రెచ్చగొడుతున్నారని నొచ్చుకున్నారు. తాము ఎప్పుడూ రాష్ట్రంలోని సమస్త రైతుల ప్రయోజనాలకోసమే పాటుపడతాం తప్ప., ఇందులో ప్రాంతీయ అసమానతలకో., పక్షపాతాలకో తావు ఉండదని., చైర్మెన్‌గా తాను ఆ ఉన్నత విలువలను పాటిస్తానన్నారు. శివరాంపల్లిలోని విజయ ఆయిల్స్‌కి అనుబంధంగా.,ఆ యూనిట్ వ్యాపారానికి వెన్నుదన్నుగా ఉండేందుకు మాత్రమే., సిద్దిపేటని ఎంచుకున్నాం తప్ప.,ఇందులో ఏవిధమైన మరో ఆలోచనలు లేవన్నారు. భవిష్యత్తులో డిమాండ్ బాగా ఉంటేకనుక.,అప్పుడు అశ్వారావుపేట లో "రెండవ రిఫైనరి" పెట్టడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారాయన. తాను తెలంగాణా ఆయిల్‌ఫెడ్ మొత్తానికీ చైర్మెన్‌ని తప్ప.,ఒక ప్రాంతానికి పరిమితమైన వాడిని కాదని, పరిపాలనాంశాల్లో ఫెడరేషన్ శాస్త్రీయంగా ఆలోచిస్తుందని, తదనుగుణమైన అధ్యయనాలు ఉంటాయని, అల్లాటప్పా నిర్ణయాలు ఉండవని, మేమేమీ "తిక్కలోళ్ళం" కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ ఒక మేనేజ్‌మెంట్ నిర్ణయాత్మక శక్తిగా ఉంటుందని., కొందరు మూర్ఖుల దుష్ప్రచారాలకు తాము ప్రతీదానికీ స్పందించబోమన్నారు. వక్రమార్గంలో ఆలోచించేవారి మనసంతా వక్రంగానే ఉంటుందని ఎద్దేవా చేశారు. బోర్డు అప్రూవల్ లేకుండా రూ.80లక్షల పేమెంట్ల వ్యవహారంమీద కూడా ఆయన స్పందించారు. అదంతా ఒక పద్ధతి ప్రకారమే ఉంటుందని, సిద్దిపేట యూనిట్ టెండర్‌కి సంబంధించి ముందు బోర్డు అప్రూవల్స్-తదుపరి డిపిఆర్-మళ్ళీ బోర్డు ముందుకు ప్రతిపాదనలు- చివరిగా ఇటెండర్- ఇంత ప్రక్రియ ఉంటుందని, అవన్నీ ఆయ్యాక ఎవరు లోయెస్ట్‌కి వస్తే వాళ్ళకి టెండర్ ఇవ్వడం జరుగుతుందని, ఇందులో పారదర్శకతకు ధోకా ఉండదని ఆయన చివరిగా పేర్కొన్నారు.




## పిల్లలు స్వతహాగా బతకడం నేర్చుకోవాలి : భానుమతి

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 14 - ప్రభాతవార్త:**

బాల్యం ఒక వరమని, సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చని న్యాయమైర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. మంగళవారం బూడిదగడ్డలోని స్నేహలత సంధ్యలత అనాధాశ్రమంలో పిల్లల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లిదండ్రుల కలల ప్రతిరూపాలు పిల్లలేనని, వారి జీవితంలో స్వతహాగా బ్రతకడం నేర్చుకోవాలని అన్నారు. విద్యతో పాటు మంచి విలువలను నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ రావిలాల రామారావు, పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, గాదె సునంద, మెండు రాజమల్లు, శాంత, ఎండీ సాధిక్‌పాషా, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, ఆశ్రమ నిర్వాహకులు సముద్రాల కొమరయ్య పాల్గొన్నారు.




## స్మార్ట్ కిడ్జ్‌లో బాలల సంబురం

**-ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల వేషధారణలు, నృత్యాలు**

**-ఓటు హక్కుపై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన**

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త**



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు సంబురగా నిర్వహించారు. తొలుత చాచా నెహ్రు చిత్రపటానికి కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల చిన్నారులు వివిధ రకాల వేషదారణలతో ఫాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్నారు. చంద్రయాన్ 3, చాచా నెహ్రు, అంబేద్కర్, వివేకానంద, ఇస్రో సైంటిస్ట్, డాక్టర్, అల్లూరి సీతారా మరాజు, శివాజీ, ఆర్మీ, పోలీస్,యమధర్మరాజు, వ్యోమగామి, విక్రమ్ ల్యాండర్, కలెక్టర్, శ్రీకృష్ణుడు, రైతే రాజు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, భార్యతో వాదించిన భర్త తదితర వేషదారాణలో చిన్నారులు అందరినీ అబ్బురపరిచారు. ఓటు విలువను తెలియజేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిదని వివరించారు. జానపద, గిరిజన, పాశ్చాత్య నృత్యాలతో చిన్నారులు అందరినీ హుషారెత్తించారు. వ్యాసరచన, నృత్యాలు, ప్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ బాలల కోసం ప్రత్యేకంగా నవంబర్ 14న చాచా నెహ్రు జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చిన్నారులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నామని, పాఠశాల తల్లిదండ్రులు తమకు సంపూర్ణ సహకారాన్ని అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**-ఓటు హక్కుపై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన**

బాలల దినోత్సవ వేడుకల్లో పాఠశాల చిన్నారులు ఓటు హక్కు వినియోగించుకోవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నెల 30న జరగుతున్న శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని తెలుపుతూ ఈ ప్రదర్శన ద్వారా సందేశమిచ్చారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ఆక్సిజన్ లాంటిదని, ఈవీఎంల ద్వారా ప్రతి ఒక్కరూ నవంబర్ 30న ఓటును సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులు తమ ప్రదర్శన ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు.



## మణుగూరులో పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్ కిషోర్

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14 :**

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం పినపాక నియోజవక్గం మణుగూరు మండల కేంద్రంలో పోలింగ్ బూత్‌లు, స్ట్రాంగ్ రూంను జనరల్ అబ్జర్వర్ ఎస్.హరికిషోర్ పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌తో కలిసి పరిశీలించారు. ఆయన తొలుత మణుగూరు జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ నందు స్ట్రాంగ్ రూం సందర్శించి పరిశీలించారు. అనంతరం మణుగూరు ఏరియా పీవీ కాలనీ హైస్కూల్, సీఈఆర్ క్లబ్‌లను సందర్శించి పోలింగ్ బూత్‌లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎలక్షన్ సెల్ కె.నాగరాజు, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

**-ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బందీ ప్రణాళితో పోలీసు విధులు**

**-ఎన్నికల విధులు, విధి విధానాలపై పోలీసు అధికారుల శిక్షణ సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్**



**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త, నవంబర్ 14**

జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసు అధికారుల ఎన్నికల విధులు, విధి విధానాలు, శాంతి భద్రతల పరిరక్షణ అంశాలపై శిక్షణ కార్యక్రమం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాటాడుతూ ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అదే విధంగా ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించడతో పాటు గతంలో జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల అనుభవాలను దృష్టిలోపెట్టుకుని ప్రస్తుత ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో వైరల్ చేసే ఏ చిన్న విషయమైన పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు గణేష్, హరికృష్ణ, భస్వారెడ్డి, రహెమాన్, రామానుజం, సారంగపాణి, ప్రసన్నకుమార్, రవికుమార్, శివరామయ్య, సుశీల్‌సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.